

# రాష్ట్ర అభివృద్ధికి వెన్నుముక

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

6వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 23, డిసెంబర్ 2024 | 16 పేజీలు



అడ్డగోలుగా ఔషధ వ్యాపారం

కాలం చెల్లిన మందుల విక్రయాలు

పేపర్ బాయ్‌తో మందుల అమ్మకాలు

ఖమ్మం కేంద్రంగా అడ్డగోలుగా మందుల అమ్మకాలు

మామూళ్ల మత్తులో డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు

షాపుల్లో బినామీల దందా..

కానరాని ఫార్మసిస్టులు

రోగుల ప్రాణాలతో చెలగాటం

2లో..

# మెడికల్ షాపుల మాఫియా!

## ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం కేంద్రంగా మెడికల్ షాపుల దందా మూడు పూలు ఆరు కాయల మాదిరిగా మారింది. ధనార్జనే ధ్యేయంగా కొందరు మెడికల్ షాపుల నిర్వాహకులు అందిన కాడికి దోచుకుంటున్నారు. బినామీ పేర్లతో కొందరు వ్యక్తులు మెడికల్ మాఫియా కొనసాగిస్తూ లక్షలకు లక్షలు పోగేసుకుంటున్నారు. ఏకంగా పేపర్ బాయ్ తో మెడికల్ షాపులో మందులు అమ్మిస్తున్నారంటే పరిస్థితి ఎలా




# సంక్రాంతి నుంచి ఇండ్లు లేని పేదలకు

# ఇందిరమ్మ ఇండ్లు

నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ ద్వారా పనులు

మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణకు కోటి 15 లక్షలు, స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు

మంత్రి తుమ్మల



16వ పేజీలో...







# సింగరేణికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి

- మణుగూరు ఏరియా డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ వార్షికోత్సవంలో జీఎం దుర్గం రామచందర్




16వ పేజీలో...



# మెడికల్ షాపుల మాఫియా..!!

(మొదటి పేజీ తరువాయి..)

ఉందో అర్థం చేసుకోవచ్చు. ఖమ్మంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో కొందరు వ్యక్తులు సాగిస్తున్న మెడికల్ దందా వ్యవహారంపై అధికారులకు తెలిసి కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు ప్రజల ప్రాణాలతో చల్లగాటం ఆడడమేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందుల అమ్మకంపై సరైన విద్యాభ్యాసం లేని కొంతమంది వ్యక్తుల చేత షాపులలో పేపర్ బాయ్స్ ని ఏర్పాటు చేసుకొని తమ కార్యకలాపాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మెడికల్ షాపు చిన్నదైనా పెద్దదైనా అందులో ఫార్మాసిస్ట్ ఉండాలి. మందులు ఎలా వేసుకోవాలో రోగికి విడమర్చి చెప్పాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. రోగి శారీరక, మానసిక పరిస్థితిని బట్టే అవసరమైన మందులు ఇవ్వాలి. ఇలా మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించాలి. కానీ ఉమ్మడి జిల్లాలో మందుల దుకాణాల వ్యాపారం కిరాణ షాపుల్లా మారింది. డాక్టర్ రాసిచ్చే చిట్టీతో సంబంధం లేకుండా ఎవరడిగినా మందులు ఇచ్చేస్తున్నారు. డిఫార్మసీ/ఎం ఫార్మసీ సర్టిఫికెట్ ఉంటే చాలు.. మెడికల్ షాపు పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మీకు తల నొప్పోందా..? జ్వరం వస్తోందా? కడుపు నొప్పి.. ఒళ్లు నొప్పులతో భరించలేకుండా ఉన్నారా? నిద్ర పట్టడం లేదా? ఏం భయం లేదు. అనారోగ్య సమస్యలపై డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే లేదు. తలెత్తిన అనారోగ్యం గురించి చెబితే చాలు.. మెడికల్ షాపుల్లో అన్ని రకాల మందులూ ఇస్తారు. ఎంత మొత్తంలో కావాలన్నా ఇస్తారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమే లేదు. ఏ మందులు వేసుకోవాలో.. రోజుకు ఎన్ని వేసుకోవాలో.. ఎన్ని రోజులు వాడాలో కూడా మెడికల్ షాపుల నిర్వాహకులే చెప్పేస్తారు. ఈ విధంగా మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలు వ్యాపారం నిర్వహిస్తున్నారు. అల్లోపతి మెడిసిన్ విచ్చలవిడి అమ్మకాలపై ఔషధ నియంత్ర అధికారులు పట్టించుకోవడం లేదు. అప్పుడప్పుడు తనిఖీలు చేయడం, నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది. నిబంధనల ప్రకారం వైద్యుల ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మెడికల్ షాపుల్లో మందులు ఇవ్వాలి. ఈ నిబంధనలను చాలా మంది దుకాణదారులు పాటించడం లేదు. జ్వరం, జలుబు, తలనొప్పి, కడుపునొప్పి గ్యాస్ట్రిక్ సమస్యలు, ఒంటినొప్పులు తదితర సమస్యలకు మెడికల్ షాపుల్లో అడగ్గానే మందలిస్తున్నారు. కార్డియాలజీ, సైక్రియాట్రిక్, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, థైరాయిడ్, యూరిన్ ఇన్ఫెక్షన్ తదితర సమస్యలకు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకూడదు. ఈ వ్యాధుల ఔషధాల్లో హై డోస్.. లో డోస్ అనే రకాలు ఉంటాయి. వ్యాధి తీవ్రత, రోగి వయసు, శరీర తత్వం తదితరాలను బట్టి డాక్టర్లు మెడిసిన్‌ను నిర్ణయిస్తారు. సాధారణంగా మెడికల్ షాపునకు వెళ్లి అడిగితే ఏ రోగానికైనా, ఎన్ని మందులు కావాలన్నా ఇచ్చేస్తున్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడ్డవారు కొందరు దగ్గుకు వాడే సిరపలు తాగుతున్నారు. కోరెక్స్, పెన్సిడ్రిల్ వంటి ఔషధాలు కొంత మత్తును కలిగిస్తాయి. ఆల్కహాల్, ఇతర మత్తు పదార్థాలకు బానిసైనవారు అవి దొరకని సమయాల్లో మెడికల్ సిరపలు వాడుతున్నట్లు ప్రచారంలో ఉంది. ఈ తరహా సిరపలు డాక్టర్ రాసిస్తేనే రోగికి ఇవ్వాలి. కానీ కొన్ని మెడికల్ షాపుల్లో ఎవరెన్ని, ఏమి అడిగినా ఇచ్చేస్తున్నారు.కాలం చెల్లిన మందుల అమ్మకాలు: మెడికల్ షాపులలో కాలం చెల్లిన మందులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. డ్రగ్స్, కాలపరిమితి దాటిన, నకిలీ మందుల విక్రయాలు సైతం జోరుగా సాగుతున్నాయి. డాక్టర్ రాసిన కంపెనీ ఔషధాలు లేకుంటే, వాటికి బదులు వేరే కంపెనీ మందులను అంటగడుతున్నారు. ఏమన్నా అంటే.. "సేమ్ ఫార్ములా.. కంపెనీ మాత్రమే వేరు. ఇది కూడా దానిలాగే పనిచేస్తుంది, అని నమ్మ బల్కుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఖమ్మంలో కొందరు చిన్నపిల్లల వైద్యులు విచ్చలవిడిగా మందులు మోతాదుకు మించి ఎక్కువ మాత్రలు, సిరప్ లు రాస్తూ మెడికల్ షాప్ ద్వారా పెద్ద ఎత్తున ఆదాయాన్ని పోకేసుకుంటున్నారు. చిన్నపిల్లలకు రియాక్షన్ వచ్చి పెదవులు పగిలిపోవడం చర్మం ఎండిపోవడం అలసట రావటం, తినగానే వామిటింగ్ చేసుకోవటం నిత్యం నిద్రపోవటం వంటి పరిణామాలు దారితీస్తున్నాయంటే డాక్టర్ రాసిచ్చిన మందులలో ఎక్కువ శాతం మోతాదుకు మించి ఉండడమేనని పలువురు వైద్యాధికారులు సూచిస్తున్నారు. రోజూ ప్రతి చిన్న, పెద్ద దుకాణాల్లో రూ.3వేల నుంచి రూ. మూడు లక్షల పైనే వ్యాపారం జరుగుతుంది. ఉమ్మడి జిల్లాలో పనిచేసే డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల అడ్రెస్సే లేరు. వారు ఎక్కడ ఉంటారో.. ఏ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నారో ఎవరికీ తెలియదు. అనేక షాపుల్లో కాలం చెల్లిన మందులు యథేచ్ఛగా అమ్ముతున్న వీరు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వారి గురించి ఎవరైనా ప్రస్తావిస్తే ఫీల్డ్ లో ఉన్నారని సిబ్బంది సమాధానం చెబుతున్నారు.అర్హత, అనుభవం లేని వ్యక్తులు ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లతో మెడికల్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇష్టానుసారం మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడు. లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది..!! మందుల షాపులు బినామీ వ్యక్తులే నిర్వహిస్తున్నారు. ప్రొఫెషనల్ ఫార్మసిస్టు ఆధ్వర్యంలో అవగాహన ఉన్న సిబ్బందితో మాత్రమే దుకాణాలను నిర్వహించాలి. చాలా మంది తక్కువ వేతనంతో యువకులకు పనిలో పెట్టుకుంటున్నారు. మెడికల్‌పై పరిజ్ఞానం లేని వారిని పేపర్ బాయ్ వంటి వ్యక్తులు షాపులను నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు, ఏడీలు మెడికల్ షాపుల నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకొని నిబంధనలకు పాతరేస్తున్నారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లతో ఒప్పందాలు చేసుకొని మందుల దుకాణాలు నిర్వహిస్తున్నారు.మామూళ్ల మత్తులో డ్రగ్ ఇన్స్పెక్టర్లు :డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ యాక్ట్ ప్రకారం ప్రతీ మెడికల్ షాపులో రిజిష్టర్డ్ ఫార్మసిస్టు ఉండాలి. బిఫార్మసీ, ఎం ఫార్మసీ ఇలా ఏదో ఒక ఫార్మసీ కోర్సు చేసిన వారు మాత్రమే మెడికల్ షాపు నిర్వహించాలి. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో ఔషధ నియంత్రణ శాఖ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయాలి. ఏరియా ఇన్‌స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ కొందరు ఏరియా ఇన్‌స్పెక్టర్లు మామూళ్ల మత్తులో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు అనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి.పర్సంటేజీలు మాట్లాడుకొని... జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి నిబంధనలు పాటించని మెడికల్ షాపులు, కెమిస్ట్ డ్రగిస్ట్ ఏజెన్సీలపై దృష్టిసారించి నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విచ్చలవిడిగా కాలం చెల్లిన మందులు అమ్ముతూ సొమ్ము చేసుకుని వ్యక్తులను, అదేవిధంగా ఎమ్మార్పీ రేట్ కంటే తక్కువగా మందులను పర్సంటేజ్ ఇలా రూపంలో పెద్ద ఎత్తున మందులు కొనుగోలు చేసి ఎమ్మార్పీ రేట్లు ఏ విధంగా అయితే ఉన్నాయో వాటిని అంటగడుతూ వాటికి జతగా మరికొన్ని మాత్రలను కాంబినేషన్ రూపంలో రోగులకు అందించి సొమ్ము చేసుకుంటున్నారు కొందరు కేటుగాళ్లు. ఇటువంటి వ్యక్తులపై పెట్టిన చర్యలు తీసుకునేందుకు తక్షణమే మందుల షాపులపై తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల భావిస్తున్నారు. మెడికల్ షాప్ లో జరుగుతున్న మెడికల్ మాఫియా విధానాన్ని కట్టడి చేయాలని ప్రజలు భావిస్తున్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్‌టీయూ మిత్రపక్షాలు

**బూర్గంపహాడ్ ,డిసెంబర్ 22 ప్రభాతవార్త**

త్వరలో ఐటీసీ భద్రాచలం యూనిట్ లో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా బీ ఆర్ టీ యూ అధ్యక్షులు సాని కొమ్ము శంకర్ రెడ్డి, మిత్ర పక్షాల నాయకులు అన్నీ గ్రామాలు ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.కార్మికులు ఉదయం నుండి పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారం జయప్రదం చేశారు..ప్రధాన ప్రతి పక్షం చేయలేని పనిని మూడో స్థానంలో ఉన్న బీ ఆర్ టీ యూ మిత్ర పక్షాలు చేస్తున్నాయి అని కార్మికులు అంటున్నారని అన్నారు...మేము గెలిస్తే కార్మికులకు వంద శాతం మెడికల్ స్కీమ్ వర్తింప చేస్తామని మిని మ్యాని ఫెస్టో కి సంబందించిన కరపత్రాలు పంపిణీ చేశారు.గత పద మూడు వేతన ఒప్పందాల్లో కార్మికులకు జరిగిన అన్యాయం గురించి స్వయంగా కార్మిక కుటుంబాలు చర్చించు కుంటున్నాయని తెలిపారు..త్వరలో జరిగే ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్న బీ ఆర్ టీ యూ మిత్ర పక్షాల కు ఓటు వేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.గత నలభై నాలుగు సంవత్సరాల కంపెనీ చరిత్రలో ఆరు సార్లు టీ ఎన్ టీ యూ సీ,ఏడు సార్లు ఐ ఎన్ టి యు సీ యూనియన్లు ఆధిపత్య పోరు , బల నిరూపణ తప్ప కార్మికులకు సంబంధించిన చిన్నపాటి మౌలిక స్థితిని కూడా బాగుపర్చలేక పోయాయి అని.ముఖ్యంగా మెడికల్ స్కీమ్ కు సంబంధించి మారుతున్న కాలానికి అనుగుణంగా చిన్నా,చితక



మార్పులు చేస్తున్నారే తప్ప కార్మిక కుటుంబాలకు మెడికల్ భరోసా ఇవ్వకపోవడం ఇరు సంఘాల అసమర్థతకు నిదర్శనం అని అన్నారు.. పై పెచ్చు గరిష్ఠంగా పద మూడు లక్షల రూపాయల లోపాయకరంగా మెడికల్ స్కీమ్ ను రాస్తూ..వంద శాతం మెడికల్ ఫ్రీ అని ప్రచారం చేసుకుంటూ...తామేదో అద్భుత కల్పనను సృష్టిచామని అన్నట్లుగా వ్యవహరించిన వీరి తీరు... ఒక్క కార్మికుడుకు క్యాన్సర్ కి బలై నందుకు అట్టి విషయం బయటకు వస్తే గాని కార్మికులకు తెలియలేదు వీరు చేసిన డొల్ల మెడికల్ స్కీమ్.అని..కార్మికులకు ఇప్పటికే గ్రహించారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని మారుతున్న కాలానికి అనుగుణంగా కార్మిక కుటుంబ సమేతంగా అన్నీ రకాల వ్యాధులకు, పూర్తి శరీరానికి వంద శాతం ఉచితంగా మెడికల్ అందిస్తామని మొట్ట మొదటి ప్రాధాన్యతను మెడికల్ స్కీమ్ అందిస్తూ బీ ఆర్ టీ యూ, సీ ఐ టీ యూ, ఐ ఈ యూ, బహుజన సంఘాల సంయుక్తంగా ఈ సారి మెడికల్ స్కీమ్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. విద్యా ప్రమాణాల విషయంలో ఉన్నత ప్రమాణాలతో పోటీ) ప్రపంచంలో నెగ్గే విధంగా నాణ్యమైన విద్యను అందించే క్రమంలో స్కూల్ నీ సమూల ప్రక్షాళన చేస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు సాధించి తీరుతాం అని తెలిపారు. ప్రస్తుత బదిలీలకు భవిష్యత్తులో జరగబోవు రిక్రూట్ మెంట్ నందు సీనియారిటికి ప్రాతినిధ్యం ఇస్తూ ఎటువంటి షరతులు,ఖర్చులు లేకుండా నిష్పక్షపాతంగా బదిలీ కార్మికులకు పర్మినెంట్ ను సాధిస్తాం అని పేర్కొన్నారు.

అదే విధంగా పర్మినెంట్ కార్మికుల సహోదరులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ని 3 గ్రేడ్ క్వార్టర్స్ కోరుకున్న ప్రతి కార్మికుడికి సాధించి తీరుతాం అని అన్నారు. కార్మికుల ప్రమోషన్ పాలసీని ఓటు బ్యాంక్ రాజకీయాలకు ఎమోషన్ పాలసీకి స్వస్తి పలుకుతూ..ప్రతి కార్మికుడు భవిష్యత్ లో గ్రేడ్ టైమ్ ను నష్ట పోకుండా టైమ్ బాండ్ పాలసీన్ది సాధించి తీరుతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషం

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి డిసెంబర్ 22** సి ఎం కప్ పోటీలలో భాగంగా నల్గొండలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ బాలుర జూనియర్ విభాగంలో జిల్లాకు చెందిన దాసరి జయశీల్ కుమార్ 105 కిలోల కేటగిరీలో జిల్లాలో మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం పట్ల ఆమె దాసరి జయసీల్ కుమార్ ను అభినందించారు. ఆదివారం ఆమె తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో సాధించిన మెడల్ ను జయాశీల్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జయాశీల్ కుమార్ ను అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో సైతం ప్రతిభ కనబర్చి జిల్లా కు పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సిరెడ్డి, చీఫ్ సెలెక్టర్ అష్రఫ్, కలెక్టర్ సి సి ప్రసాద్,తదితరులు ఉన్నారు

## గుండె ఆపరేషన్‌కు 5లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే

***చింతపల్లి,డిసెంబర్22,ప్రభాతవార్త:***

చింతపల్లి మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ జుబేర్ తండ్రి జావీద్ కుమారుడు గుండె సంబందించిన వ్యాధితో గత సంవత్సరకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు.స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌ను కలవడంతో ఆయన స్పందిస్తూ తక్షణమే ఆపరేషన్‌కు అయ్యే ఖర్చు 5 లక్షల రూపాయలను ఎల్‌వోసి ద్వారా అందించారు.ఆసుపత్రిలో గుండె ఆపరేషన్ అయిన అనంతరం ఆదివారం ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయి రావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలుడిని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసు కున్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుం దని హామీ ఇచ్చారు.బాలుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బాలునాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంతం సంజీవరెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు జహంగీర్,రియాజ్‌పాషా,మాజీ ఎంపి టిసిలు నల్లవెల్లి సదానందం,జుట్టు నరసింహ,కాసారపు శీను,గుణమోని కొండల్ యాదవ్,తదితరులు ఉన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ





__వైరా, డిసెంబర్22,ప్రభాతవార్త:__

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా రూ.80లక్షలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. వైరా నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని రూ.80లక్షలు విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆదివారం వైరా నియోజకవర్గ కేంద్రంలో క్యాంపు కార్యాలయం నందు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రేస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, సిఎం రిలీఫ్ ఫండ్‌చెక్కులే కాకుండా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ, రైతు భరోసా లాంటి కార్యక్రమాలతో భూభారతి అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కనివిని ఎరగని రీతిలో సిసి రోడ్లు గాని, బిటిరోడ్లు గాని, కొన్ని కోట్లతో శాంక్షన్ చేపించి వర్క్‌లు చేయించడం జరిగింది. అదేవిధంగా వివిధ గ్రామాలకు అనుసంధానం చేస్తూ లింకు రోడ్లను కూడా పనులు పూర్తి చేయడం జరిగింది. వైరా నియోజకవర్గ ప్రజలకు నావంతుగా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసుకుంటూ వెళుతున్నాను. ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీని ఆదరించాలని అదేవిధంగా రానున్న రోజుల్లో అది సంక్రాంతి కల్లా అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్ళు అందించడం జరుగుతుంది. ఈ ప్రజాపాలనలో ప్రజలే పాలకులుగా వ్యవహరించాలనే సదుద్దేశనయంతో ఈ ప్రభుత్వం నడుస్తుంది. ప్రజల పక్షాన కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా తోడు ఉంటుందని హామీ ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రేస్ పఆర్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడినడ, కొణిజర్ల నారాయణ, కారేపల్లి తెల్లారి చంద్రప్రకాష్, జూలురుపాపడు మంగీలాల్, ఏన్కూరు స్వర్ణ నరేందర్, వైరా పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు దొడ్డా పుల్లయ్య, పమ్మి అశోక్, నర్వనేని అశోక్, మట్టూరు వెంకటేశ్వరరావు, పొదిలి హరినాథ్, ఫణితి శ్రీను, ఇటుకల మురళి, చప్పిడి వెంకటేశ్వర్లు, జవ్వాజి నాగరాజు, మట్టూరి కృష్ణారావు, పాలేటి నర్సింహారావు, తేలూరు వీరయ్య, కొప్పురావూరి శబరినాథ్, సైదా, సూరంపల్లి రామారావు, పెద్దప్రోలు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## నూతన దంపతులను ఆశీర్వదించిన జర్నలిస్టులు



__వైరా, డిసెంబర్22,ప్రభాతవార్త:__

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో జర్నలిస్ట్ షేక్ సుభాని మేనల్లుడు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు జర్నలిస్టులు నూతన దంపతులైన మహమ్మద్ రఫి,షేక్ జరీనాను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో తాండ్ర రమేష్, సూతకాని ప్రేమ్‌చంద్, గొల్లమందల విజయ్, పులి కృష్ణార్జున్‌రావు, సూతకాని శ్రీకాంత్, పోశం శ్యామ్ తదితరులు ఉన్నారు.

## జిల్లా సైన్స్ క్విజ్ పోటీల్లో బాల భారతి విద్యార్థుల ప్రతిభ



__తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త__

ఖమ్మం గురు దక్షణి ఫౌండేషన్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా సైన్స్ క్విజ్ పోటీలలో స్థానిక బాల భారతి విద్యాలయానికి చందిన లక్ష్మీ శ్రీజ (10వ తరగతి), ఉజ్వల (9వ తరగతి) విద్యార్థులు 4వ స్థానం సాదించారు. సుమారు 75 పాఠశాలల నుండి 250 మంది విద్యార్థులు పోటి పడిన ఈ విభాగంలో బాల భారతి విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఏఓ యాచమనేని శశాంక్, బాలభారతి విద్యాలయ పరిపాలన, అధ్యాపక బృందం అభినందించారు.

## సింగరేణి ఏరియా ఉత్తమ కార్మికులు వీరే...





__రుద్రంపూర్, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:__

సింగరేణి దినోత్సవ సందర్భముగా కొత్తగూడెం ఏరియాలో ఎంపిక అయిన ఉత్తమ అధికారులు మరియు ఉత్తమ కార్మికులు వీరే సింగరేణి దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియాకు గాను ఉత్తమ అధికారులుగా



1)ఆలుగోలు ప్రదీప్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జే.వి.ఆర్ సి.హెచ్.పి 2) సిహెచ్. దుర్గ ప్రసాద రెడ్డి, డివైస్. ఎస్ఈ (ఎస్.ఎం.ఎం.సి) జే.వి.ఆర్.ఓసి మరియు ఉత్తమ కార్మికులుగా 1) ఆసిలేటి చెన్నకేశవరావు, ఫోర్ మెన్ ఇంచార్జ్, జే.వి.ఆర్.ఓసి 2) దొడ్డిపల్లి రమేష్, శాంప్లింగ్ మజ్దూర్ జే.వి.ఆర్ సి.హెచ్.పి ఎంపిక చేశారు. ఉత్తమ అధికారులు మరియు కార్మికులుగా ఎంపిక చేయబడిన వారికి 23.12.2024న రుద్రంపూర్‌లోని ప్రగతి వనం నందు సాయంత్రం 07.30గంటలకు జరుగు సింగరేణి దినోత్సవ వేడుకలలో ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం. షాలేం చేతుల మీదుగా సన్మానం జరుగును. అలాగే ఉత్తమ ఎన్విరాన్మెంట్ హౌస్, వెల్ బేబీ షో, దీపాలంకరణ, ఉమెన్స్ కు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి అలాగే క్వాలిటీ ఎవర్నెస్ వీక్ లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను బహుకరించడం జరుగుతుందన్నారు

## జూడో బంగారు పతక విజేత యశ్వంతిక

__నర్సింహులపేట,డిసెంబర్ 22, ప్రభాతవార్త__

మండల కేంద్రానికి చెందిన బాల్యం యశ్వంతిక జిల్లా కేంద్రంలోని ఎన్టీఅర్ స్టేడియంలో శనివారం జరిగిన సిఎం కఫ్ పోటీలలో 44 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యారు. తన కూతురు కరీంనగర్ జిల్లాలో రిజినల్ క్రీడా పాఠశాలలో 8వ తరగతి చదువుచుందని బాలిక తండ్రి శ్రీనివాస్ తెలిపారు.2024 అక్టోబర్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడల్లో జాతీయస్థాయి పోటీల్లో 40కేజీల విభాగంలో ప్రతిభ చాటిందని,వరంగల్ జరిగిన ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలో బంగారు పథకం సాధించిందన్నారు.

## టిడిపి గూటికి చేరిన భద్రరాజు



__తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త__

తెలుగుదేశం పార్టీకి రెండు సార్లు మండల అధ్యక్షులుగా పనిచేసి బీఆర్‌ఎస్‌లో చేరిన ధూపాటి భద్రరాజు, దగ్గుల శివారెడ్డి ఆదివారం తిరిగి టిడిపి గూటికి చేరారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్, మండల టిడిపి అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చేరగా వారు కండువా కప్పి క్రియాశీలక సభ్యత్వం అందజేశారు. రింగ్ రోడ్ సెంటర్లో టిడిపి సభ్యత్వ నమోదును వేగవంతం చేశారు. భద్రరాజు టిడిపిలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టిడిపి ప్రతిష్ఠ కోసం తన వంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రావూరి రవి ప్రసాద్, సరికొండ శ్రీనివాసరాజు, నారపోగు ప్రసాద్, నున్నా రామారావు పాల్గొన్నారు.

## అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం

__తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త__



భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్. అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అమిత్‌షా దిష్టిబొమ్మను ఆదివారం కాంగ్రెస్, సిపిఎం నాయకులు స్థానిక రింగ్ రోడ్‌లో దగ్ధం చేశారు. పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్‌కుమార్, ఎస్‌కె. జమాల్, కోసూరి వెంకటేశ్వర్లు, బుచ్చిబాబు, నరసింహారావు, వారాల అజయ్‌కుమార్, దుగ్గిదేవర రవీంద్ర, సీపీఎం నాయకులు రాజబోయిన సైదులు, సత్తెనపల్లి నరేష్, చల్లా నాగేశ్వరరావు, బత్తుల పెద్ద వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో పీవీరావు వర్ధంతి వేడుకలు



__తల్లాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్త__

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పీవీ రావు 19వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన తల్లాడలో మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దామవరపు నరసింహారావు మాట్లాడుతూ పీవీ రావు వర్ధంతి, జయంతులు రాష్ట్రంలో అన్ని జిల్లాలలోనూ, అన్ని మండలాలలోనూ జరుపుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు బండి బాలశౌరి, ప్రధాన కార్యదర్శి వేము అశోక్, టౌన్ సెక్రటరీ అమర్లపూడి స్లీవరాజు, సాతునూరి చిరంజీవి, తుమ్మల రవి, విజయ్, అమర్లపూడి రాకేష్, సాలె కృష్ణ, సాలె కళ్యాణ్, సాలె మరియన్న తదితరులు పాల్గొన్నారు.




## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింప చేయాలి- టిపిటిఎఫ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




గత రెండు వారాల నుండి తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్ల కార్యాలయాల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కార్యదర్శి బి.రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు వి.సరియా లు ప్రభుత్వాన్ని కోరారు. పాత పాల్వంచ లోని ఐడిఓసి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించి ఎం.రామాచారి, బి.రమేష్, వి.సరియ లు మాట్లాడుతూ....



రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మాదిరిగా కేజీబీవీ లలో బోధన బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తూ, తక్కువ జీతంతో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వీరి శ్రమను గుర్తించి వెంటనే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, మండల స్థాయిలో సిఆర్పి ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు మొదలైన ఉద్యోగులు ఎంతోకాలంగా వారి హోదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు నిర్వహిస్తూ విద్యాశాఖకు వెన్నెతెస్తున్నారని, వీరికి కూడా రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్న సుప్రీంకోర్టు తీర్పును వర్తింపజేయాలని, పిఆర్సి కమిషనర్ సిఫారసు ప్రకారం కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత, వైద్య సదుపాయం కల్పించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగా అన్ని సెలవులను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. వీరి సమ్మె ఉధృతమై విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నిరసన వ్యక్తం కాకముందే వీరి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై టి పి టి ఎఫ్ చే ప్రచురించబడిన కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.నర్సయ్య బి సుధాకర్ టి.హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

దుమ్ముగూడెం,డిసెంబర్ 22, ప్రభాతవార్త :



ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్‌తో రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో ఎడమ కాలు విరిగి (ఫ్యాక్చర్) తీవ్రంగా రక్త స్రావం అయిన ఘటన శనివారం సాయంత్రం నర్సాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన కనుకు వెంకటరామయ్య (73) భద్రాచలం నుండి వచ్చిన ఆటో దిగి రోడ్డు దాటుతుండగా చర్ల వైపు నుండి అతి వేగంతో వస్తున్న ఒక ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో వెంకటారామయ్య కు ఎడమ కాలు (ఫ్యాక్చర్) విరిగి తీవ్రంగా రక్త స్రావం కావడంతో స్థానికులు హుటాహుటిన 108 కు ఫోన్ చేసి భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.

# లంబాడీల అభ్యున్నతికి సమిష్టిగా ముందుకు సాగుదాం

**-లంబాడీల ఐక్యతకు ఆదర్శంగా సారపాక బంజారా ఆత్మీయసమ్మేళనం**

**-టీఎస్ టీటీఎఫ్‌రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్**





సారపాక, ప్రభాతవార్త :



లంబాడీల అభ్యున్నతి కొరకు సమిష్టిగా ముందుకు సాగాలని టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, తండా నాయకులు బీ.కిషన్‌నాయక్, బి.నంద్యానాయక్, అజ్మీరా రాంజీనాయక్‌లు ఉద్ఘాటించారు. ఆదివారం సారపాకలో జరిగిన బంజారాల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. ముందుగా భాస్కర్‌నగర్, రాజీవ్‌నగర్, గాంధీనగర్‌ల మీదుగా ర్యాలీ ప్రారంభమై సేవాలాల్ మహరాజ్ ఆలయంలో పూజలు నిర్వహించి సారపాక ముత్యాలంపేట, మసీదు ఏరియా నుంచి భారీగా ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీను మాజీ సర్పంచ్ చందునాయక్, జర్పుల భద్రునాయక్, గుగులోత్ భీమానాయక్, భూక్య భీమ్లానాయక్, గుగులోత్ లక్ష్మణ్‌నాయక్, భూక్యా లక్ష్మణ్‌నాయక్ ర్యాలీను స్వాగతించి పుష్కరవనంకు చేరుకుంది. అనంతరం ఎస్.జగన్‌నాయక్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ... సారపాక గ్రామంలో సుమారు 30 సంవత్సరాలుగా సర్పంచ్‌గా కొనసాగిన దివంగత ధరావత్ రాజునాయక్, అతని కుమారుడు చందునాయక్ సేవలు మరువలేనివని, ఆయన అడుగు జాడల్లో ప్రస్తుత యువత నడిచి ఆయన ఆశయ సాధన కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా సమిష్టిగా పోరాడి ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని సూచించారు. అన్ని వేళలా కుల పెద్దల సహాయం, సహకారం ముఖ్యమని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ చందునాయక్ మాట్లాడుతూ ... సారపాక గ్రామం కుగ్రామం స్థాయి నుంచి ప్రస్తుతం అంచెలంచెలుగులా ఎదిగి దివంగత రాజునాయక్ సారథ్యంలో అనేక కాలనీలలో కులమతాలకు అతీతంగా స్థలాలు చూపించి ఇటు రాజీవ్‌నగర్ నుంచి అటు తాళ్లగొమ్మూరు వరకు, సుమారు 80 శాతం బహుళ అంతస్తుల ఇండ్లు కట్టుకున్నేలా కులమతాలకు అతీతంగా అందరిని ప్రోత్సహించామని, ఎన్నో వ్యయప్రయాసాలను ఓర్చి గ్రామాన్ని తీర్చి దిద్దామని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల వాసులు బ్రతికేందుకు సకల సౌకర్యాలు ఉండి దేశంలో రెండవ ఇండియాగా ఖ్యాతి గాంచింది సారపాకనే అని పేర్కొన్నారు. కారణం ఏజెన్సీ ఏరియాలో అందరికి వెసులుబాటు కల్పించి అందరి హక్కులకు పెద్దపీట వేసేలా సమానత్వం కల్పించామని అన్నారు. లంబాడీల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలకై ఐటిడిఏను వినియోగించుకోవాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు చదివి గ్రామంలో అందరూ గర్వపడేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీ నిర్వహకులు గుగులోత్ రాంబాబు, రఘు, శివ, సురేష్‌నాయక్, యేసు, విక్రం, భూక్యా రాంబాబు, గుగులోత్ వెంకన్న, భూక్య లక్ష్మణ్, భూక్య యేసు, భూక్య రాంలాల్, భూక్య రాంబాబు, శ్యామ్, రవి, భీమా, సురేష్, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీయర్‌మఠంలో వైభవంగా ధనుర్మాసోత్సవాలు

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం శివారులో గల రాజవీధిలోని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి వారి మఠంలో వారి మంగళా శాసనాలను అనుసరించి ధనుర్మాస వ్రత మహోత్సవాలు మఠంలో మొదటి అంతస్తులో వున్న రంగనాథస్వామివారి ఆలయ ప్రాంగణంలో వైభవంగా జరుగుతున్నాయి. అనేకమంది మహిళా భక్తులు పాల్గొని ఆండాళ్ తల్లి గోదాదేవి రచించిన తిరుప్పావై పాశురాలను భక్తి శ్రద్ధలతో పఠించి తల్లి గోదాదేవి కృపకు పాత్రులయ్యారు. జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఆదివారం వేద పండితులైన స్థానాచార్యులు స్థల సాయి బోధిస్తూ ధనుర్మాస విశిష్టతను, తిరుప్పావై లోని 7వ పాశురం యొక్క ప్రాముఖ్యతను అర్థవంతంగా విశ్లేషిస్తూ భక్త జనులకు వివరించి చెప్పారు. హేమంత



ఋతువులోని మొదటి మాసమైన మార్గశిర మాసంలో ఆచరించే ఈ వ్రతం మొదట పార్వతీదేవి అమ్మవారు, తరువాత గోపికలు, ఆ తరువాత గోదాదేవి ఆండాల్ తల్లి ఆచరించి తరించారని ఆ క్రమంలో మనం కూడా యథాశక్తి పాశురాల సారాంశాన్ని గ్రహించి, తిరుప్పావై పఠించి ఆధ్యాత్మికతను, భక్తిని తద్వారా మన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని బోధించారు. అనంతరం అర్చక స్వాములు పొడిచేటి సీతారామాను జాచార్యులు, రఘుపుంగ వాచార్యులు, బాలక అర్చక స్వాములు వరుణ్, వినయ్, అభిరాం లు తిరుప్పావై పాశురాలను రాగయుక్తంగా పాడి వినిపించారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందించారు. దక్షిణ అయోధ్యగా పేరు పొందిన భద్రాచలంలో, శ్రీ రామదాసుల వారు ప్రతిష్ఠించిన సీతారామచంద్రుల వారి కరుణా కటాక్షాలతో, చిన్నజీయర్ స్వామి వారి శుభాశీస్సులతో ఇటువంటి కార్యక్రమాల ద్వారా భక్తిని, ముక్తిని, ఆధ్యాత్మికతను జనుల్లో పెంపొందించడమే తమ లక్ష్యమని తద్వారా సంస్కృతి సాంప్రదాయాలను విస్తృత పరచడం తమ ఆశయమని మఠం నిర్వాహకులు తెలియజేసారు. అతిథులుగా పట్టణ ప్రముఖులైన పొడిచేటి ప్రహ్లాదాచార్యులు, సత్యనారాయణ శాస్త్రిలు, అల్లం నాగేశ్వరరావు దంపతులు, విచ్చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. రంగారెడ్డి, తదితరులు ప్రజ్ఞా వికాస్, యువ వికాస్, ఆరోగ్య వికాస్, సంస్కార వికాస్ అనే సేవా విభాగాలలోని సేవా సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ ప్రముఖుల పర్యటనను జయప్రదం చేయండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

బీసీ ప్రముఖులైన ఈ నెల 24వ తేదీన భద్రాచలంలో జరగనున్న మాజీ ఐఏఎస్ అయిన తెలంగాణ ఇంటెలెక్ట్యూవల్ ఫారం అధ్యక్షులు చిరంజీవులు, బీసీ సమాజ్ వ్యవస్థాపకులు సంగెమ్ సూర్యారావు పర్యటనను విజయవంతం చేయాలని బీసీ రిజర్వేషన్ ఐక్య వేదిక కన్వీనర్ బొలిశెట్టి రంగారావు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని గోల్డ్‌స్మిత్ కాలనీలోని శ్రీమద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి



కళ్యాణమండపం వేదికగా జరిగిన సమావేశంలో రంగారావు ప్రసంగించారు. సమావేశంలో కో.కన్వీనర్ తాళ్ల రవికుమార్, తమ్మల్ల వెంకటేశ్వరరావు, కడియం రామాచారి, బండారు నాగేశ్వరావు, అనుగోజు నర్సింహాచారి, మల్లు యాదవ్, కోపానతి శాంతరావు, అనుమల్ల గంగాధర్, రాగం నిర్మలనాథం, ఏకుల రామచంద్రరావు, గండేపల్లి హనుమంతరావు, ఇజ్జగిరి కిరణ్, కొమ్మనపల్లి ఆదినారాయణ, దేవరపల్లి వెంకటేశ్వరావు హాజరయ్యారు.

# పెండింగ్ దరఖాస్తుల పై దృష్టి సారించాలి...

## - ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి...





కొత్తగూడెం, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:

కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అండ్ డిస్టిక్ మెజిస్ట్రేట్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయాదేవి స్పెషల్ సమ్మరీ రివిజన్ 20 25, పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన ఎలక్ట్రోల్ అబ్జర్వర్ బాలమాయదేవి కి పూల మొక్క ఇచ్చి కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఆమెకు జిల్లాలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ ఐడి కార్డుల జారీ, పోలింగ్ కేంద్రాలలో చేసిన ఏర్పాట్లు తదితర అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు, పెండింగ్లో ఉన్న ఫామ్ 6,7,8, లను వెంటనే పరిష్కరించాలని, దివ్యాంగ ఓటర్లను, గుర్తించాలని, షెడ్యూల్ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని, వారి యొక్క సలహాలు, సూచనలు ఎన్నికల కమిషన్కు పంపాలన్నారు, నాణ్యమైన ఓటరు ఏపిక్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయాలన్నారు, ఓటర్ అవగాహన పై స్వీప్ ఆక్టివిటీస్, స్టార్ క్యాంపైనర్స్ ద్వారా డిగ్రీ కాలేజెస్, ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడికల్ కాలేజ్ అన్ని విద్యాసంస్థలలో కార్యక్రమాలు నిర్వహించి ఓటరు నమోదు ఓటు హక్కు పై అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు, అన్ని పోలింగ్ కేంద్రాలలో , దివ్యాంగుల కోసం ర్యాంప్స్ ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, మరుగుదొడ్ల, విద్యుత్ సరఫరా సౌకర్యం, అన్ని మోలిక వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య,భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్లు, ఎలక్షన్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, మరియు బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం

- జిల్లా అభివృద్ధి పై ముగ్గురు మంత్రులది వివక్షపూరిత వైఖరి -విలేకరుల సమావేశంలో సిపిఎం నూతన జిల్లా కార్యదర్శి మచ్చ



కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

జిల్లా సమగ్ర అభివృద్ధికై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కానున్నట్లు సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం నూతన జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలియజేశారు. స్థానిక మంచికంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజులపాటు ఇల్లందు పట్టణంలో రెండ్ రోజుల పాటు జరిగిన జిల్లా మహాసభలో ప్రజా సమస్యలపై ఆమోదించిన తీర్మానాలు వెల్లడించారు. జిల్లా మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలపై సిపిఎం నిర్వహించిన పోరాటాలు సాధించిన విజయాలు సమీక్షించుకొని భవిష్యత్తులో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన పోరాటాల రూపకల్పన చేశామని, ఆయన తెలియజేశారు. జిల్లా అభివృద్ధి పట్ల ముగ్గురు మంత్రులు కూడా వివక్షత ప్రదర్శిస్తున్నారని పేరుకే రెండు జిల్లాలు రెండు కళ్ళు లాంటివి అనే మాటలతో మభ్యపెడుతున్నారు తప్ప జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక రూపొందించడంలో నిధులు తీసుకురావడంలో వివక్షత చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రత్యేకించి జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ద్వారా మన జిల్లాలో ఉన్న పంటలకు నీరు అందించే విధంగా జిల్లా మంత్రులు ఆలోచించడం లేదని జిల్లాకు అన్యాయం జరుగుతుందని అందుకోసం భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రజా సమస్యలే ఎజెండాగా భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావడానికి ఇల్లందు మహాసభలు పిలుపునిచ్చాయని అందుకు పార్టీ శ్రేణులు నూతన సంవత్సరంలో నూతన పోరాటాలకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలియజేశారు. ఈ మహాసభలో ముప్పై నాలుగు మందితో జిల్లా కమిటీ మరియు పదకొండు మందితో కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం జ్యోతి, లిక్కి బాలరాజు కే బ్రహ్మాచారి అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ జిలకర పద్మ భూక్య రమేష్ లు పాల్గొన్నారు

# పదవీ విరమణ ఉద్యోగి అఫ్జల్ కు ఘన సన్మానం



రుద్రంపూర్, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న అఫ్జల్ పదవీ విరమణ మహోత్సవం కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని అఫ్జల్ ను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో సుమారు 34 సం.లుగా విధులు నిర్వహించి పదవి విరమణ చేయుచున్న మహమ్మద్ అఫ్జల్ ( ఈ పి ఆపరేటర్ ) 34 ఏళ్ల క్రితం సింగరేణి సంస్థలో నియామకమై రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని వారిని అభినందించారు. సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్దతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ పూర్తిచేసే వారిని అభినందించారు. పదవి విరమణ పొందిన ఉద్యోగి అఫ్జల్ అధికారుల, సూపర్వైజర్ల, తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కమిటీ నాయకులు జె.రాజేశ్వరరావు , బ్రాంచ్ నాయకులు గౌస్ , తీగల క్రాంతి కుమార్, అశోక్ కుమార్, రామస్వామి, నరేందర్, రషీద్, సీతారామరాజు, రఫీ, వి.శ్రీనివాస్ , డానియల్, రాజేశ్వరరావు, కుమార్, రాజశేఖర్, సంపత్, అనిల్, సక్రు, మల్లారపు కొమురయ్య, శ్రీనివాస్, పవన్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ముక్కోటి ఉత్సవాలకు రండి...

## - జిల్లా కలెక్టర్ కు ఈవో ఆహ్వానం ...





కొత్తగూడెం, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:

జనవరి 9,10 తేదీల్లో జరిగే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను ఐడీఓసీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ భద్రాచలం ఆలయ ఈవోను ముక్కోటి ఉత్సవాల సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య, భద్రత సదుపాయాలు వంటివి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ముక్కోటి వేడుకల ఏర్పాట్లు భక్తులు మెచ్చేలా ఉండాలన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని సూచించారు ...

## విశ్వామిత్రకు భారత్ విభూషణ్ బాల పురస్కారం




కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో వల్లూరి శ్రీనివాస్ నేతృత్వంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే ను ప్రత్యేక రోజుగా పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో సామాజిక రంగంలో సేవలు అందిస్తున్న వారికి నిర్వాహకులు జాతీయ అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం గారు ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డును అందజేశారు ఐదు సంవత్సరాల ప్రాయాయంలోనే పర్యావరణ పరిరక్షణకై కృషి చేస్తున్న చిన్నారి మూడు విశ్వామిత్ర చౌహాన్ కు భారత్ విభూషణ్ బాల పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు అనంతరం ప్రకృతి ప్రేమికుడు తో కలిసి ఉద్యమ నేత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం రవీంద్ర భారతి ఆవరణంలో మొదుగు మొక్కను నాటారు.

# కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం...

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 22 - (ప్రభాతవార్త):

లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ తెలగ రామవరం గడ్డిగుట్ట గ్రామపంచాయతీల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం తూము.చౌదరిగారి ఆద్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రివర్యులు గౌ,,శ్రీ,,పొంగులేటి.శ్రీనివాసరెడ్డిగారి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కారమార్గం చూపిస్తానని వాగ్దానం చేశారు. త్వరలోనే అర్హులైన ప్రతొక్కరికి ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని తెలిపారు. గిరిజన రైతులకు కంటికి





రెప్పల కాపాడుకుంటామని, రైతు రుణమాఫీ ఎవరికైనా పెండింగ్ ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు.కార్యకర్తలకు ఎలాంటి సమస్యలున్నా ఖచ్చితంగా పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పూణ్ణె, శ్రీనివాస్, డిసిసి జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్, కారుకొండ కస్టర్ ఇంచార్జ్ యాసారపు నర్సింహారావు, మాజీ సర్పంచ్ బలరాం, గుండ్ల రవి, కొర్ర మంగయ్య, ఏనుగుల వెంగళరావు, మాచర్ల శ్రీను, కాకండి సతీష్, గుడి వెంకటేశ్వరరావు, తండా రాములు, బానోత్ చిన్న, బానోత్ జానీ, తోట జైపాల్ రావు, రాజు, వినదులరావు, నరసాని సత్య, కాకంటి సత్యం, పవన్ కళ్యాణ్, మాలోత్ లక్ష్మణ్, బోడ నాగ, లావుడి నరేష్, మున్నిటి రాము, గుండాల శివ, గుండ్ల మోహన్రావు, వార్డు లక్ష్మణ్, యాసారపు పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## సేవాలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా దేవీలాల్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



పాల్వంచ టౌన్, డిసెంబర్ 22 - (ప్రభాతవార్త):

హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన వేదికలో ఆదివారం జరిగిన సేవాలాల్ బంజారా సంఘం స్థాపించి 10 సంవత్సరాలు గడిచిన సందర్భంగారాష్ట్ర నలుమూలలనుండి రెండు వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభలో సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర కమిటీ దేవీలాల్ నాయక్‌ను సేవలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మోతిలాల్ నాయక్ నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ... గిరిజన జాతి సమస్యలపై తన పోరాటం ఉంటుందని జాతి శ్రేయస్సు కోసం పాటుపడతనని బంజారా జాతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షులు గాంధీ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్భా పాఠశాలలో విద్యార్థుల ఆందోళన

### కస్తూర్భాలో పనిచేసే టీచర్‌ల సమస్యలు పరిష్కరించాలి

ములకలపల్లి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):

కస్తూర్బా గాంధీ వసతి గృహాల్లో పనిచేస్తున్న టీచర్‌ల సమస్యలు పరిష్కరించి వారిని వెంటనే విధుల్లోకి తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రామ్ చరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు టీచర్‌లు లేరంటూ ఆందోళనకు





దిగారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ టీచర్‌లు ధర్నాకు దిగడంతో కెజిబివిలో పాఠాలు బోధించే వారు కరువయ్యారని అన్నారు. దింతో టీచర్‌లు లేకపోవడంతో పాఠాలు కోల్పోతున్నారని, డైలీవేజ్ పనిచేసే వర్కర్‌లు సమ్మెలో ఉండటంతో భోజనం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత 12 రోజులగా విద్యార్థులకు తరగతులు జరగడం లేదని, పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో 10, ఇంటర్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఈ విషయంపై పాలకులు ఎవరూ పట్టించుకోవడం లేదని కనీసం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి టీచర్ల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించి విద్యార్థులకు తరగతులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల నాయకులు పల్లవి, రూప్సీ, సమీర, దివ్య, స్వాతి, నందిని, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో గడ్డం వెంకటస్వామి వర్ధంతి



పాల్వంచ టౌన్, డిసెంబర్ 22 - (ప్రభాతవార్త):

కేటీపీఎస్ 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో "గడ్డం. వెంకటస్వామి" గారి చిత్రపటానికి పూలమాల అలంకరించి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గడ్డం వెంకటస్వామి స్ఫూర్తితో కార్మికులు, ఇంజనీర్లు పనిచేసి సంస్థకు అలాగే రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, వెంకటస్వామి గారు ఆజన్మాంతం పేద, బడుగు, బలహీన వర్గ ప్రజల కొరకు శ్రమించిన వ్యక్తిగా కొనియాడటం జరిగినది.ఈ కార్యక్రమంలో సీఈతో పాటు 5, 6 దశల ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ధర్మారావు, కృష్ణ, మొక్షవీర్, భాగం. రాధా కృష్ణ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొనటం జరిగినది.

# ప్రశాంతంగా సింగరేణి ఇంటర్నల్ రాత పరీక్ష

### - పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జీఎం పర్సనల్ శ్రీనివాసరావు

కొత్తగూడెం, డిసెంబర్ 22 - (ప్రభాతవార్త):

సింగరేణి సంస్థ లో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(ఎలెక్ట్రికల్- ఈ1 గ్రేడ్) మరియు జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(మెకానికల్- ఈ1 గ్రేడ్) పోస్ట్ ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు ఆదివారం నిర్వహించిన వ్రాత పరీక్ష ప్రశాంతంగా జరిగింది. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(ఎలెక్ట్రికల్ - గ్రేడ్‌ఈ1) 21 ఖాళీలకు గాను అర్హులయిన 11 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 7 మంది అభ్యర్థులు



హాజరయ్యారు. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (మెకానికల్- గ్రేడ్‌ఈ1) 28 ఖాళీలకు గాను అర్హులయిన 7 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 7 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం(పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి కె.శ్రీనివాస రావు మరియు జీఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాదరావులు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు.

## వృద్ధులు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

ములకలపల్లి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త):



కాంగ్రెస్ నాయకులు, తుమ్మల ప్రధాన అనుచరుడు అయిన టువంటి అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధులు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండలంలోని జగన్నాధపురం సొసైటీ, నల్లమూడి గ్రామంలోని దాదాపు 150 మందికి ములకలపల్లి ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ చేతుల మీదుగా పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి



కొత్తగూడెం, (ప్రభాతవార్త):

సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ, రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాలలోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.సింగరేణి సంస్థ సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

# అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు అవమానకరం



**ఎర్రుపాలెం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** దేశంలో చట్టాలు చేసే అత్యంత కీలకమైన పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వం వివాదాస్పద వ్యాఖ్యలకు పూనుకొని రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా హక్కులు కల్పించిన అంబేద్కర్ పేరు చెప్పడాన్ని ఫ్యాషన్‌గా చిత్రిస్తూ దానికి బదులు దేవుడి పేరు అన్నిసార్లు తలుచుకొని ఉంటేనన్న పుణ్యం వచ్చేదని చెప్పడం పార్లమెంటులో అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు యావత్ ప్రపంచాన్ని అవమానపర్చడమేనని సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక రింగ్‌రోడ్డు సెంటర్లోగల రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై కావాలనే ఉద్దేశపూర్వకంగా చేసిన అనుచిత వ్యాఖ్యలు అవమానించేలా ఉన్నాయని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆపదవిలో కొనసాగే అర్హత లేదని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పనికిరాదని ఈ రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంలోకి చొప్పించి అమలుచేయాలనే కుట్రలో భాగంగానే అమిత్‌షా నిసిగ్గుగా మాట్లాడారని విమర్శించారు. మతోన్మాద బీజేపీని తిప్పికొట్టాలని, రాజ్యాంగ వ్యవస్థలను సైతం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఎం నాయకులు బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, షేక్. ఇస్మాయిల్, మల్లెల లక్ష్మణ్‌రావు, రాజీవ్‌గాంధీ, దేవరకొండ శ్రీను, బాబూరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్. నాగుల్‌మీరా, రామాల మోక్షానందం, షేక్. బాజీ, కన్నెపోగు శ్రీను పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతోత్సవాలను జయప్రదం చేయండి



**చింతకాని డిసెంబరు 22 ప్రభాత వార్త...** సిపిఐ శతజయంతి సందర్భంగా ఖమ్మం నగరంలో నిర్వహించే భారీ ప్రదర్శనలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు ఆదివారం సిపిఐ నాగిలిగుండ గ్రామ శాఖ సమావేశం అరికోట్ల భాస్కర అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి జమ్ముల జితేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ 100 వ సంవత్సరంలో అడుగుతున్న సందర్భంగా ఖమ్మం లో భారీ ప్రదర్శన రెడ్ షర్ట్ వాలంటరీలు కవతు బహిరంగ సభ నిర్వహించినట్లు తెలిపారు పార్టీ శత వసంతల సందర్భంగా అన్ని గ్రామాల్లో పథకావిష్కరణతో పాటు పార్టీ గత చరిత్రను పార్టీ సాధించిన పోరాట విజయాలను నేటి తరాలకు తెలియజేయాలన్నారు మూడోసారి అధికారము లోకి వచ్చిన మోడీ కార్మిక ,రైతు ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు అమిత్ షా బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించడంతో భారత రాజ్యాంగాన్ని భారత ప్రజానీకాన్ని అవమానించిదన్నారు బిజెపి మతం పేరుతో ఉన్మాదం సృష్టించిందన్నారు బిజెపి భారత రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కి ఆర్టికల్ 370 సవరణ ,ఫెడరల్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టిందన్నారు దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టి పేద వాళ్ళని బానిసలుగా మారుస్తుందన్నారు 26న జరిగే ప్రదర్శనకు భారీగా తరలిరావాలన్నారు ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి రవీంద్రబాబు నాయకులు పదిమల వెంకట నరసయ్య ,షేక్ చిన్న జాను, నజీర్ చాట్ల రమేష్ పంది పుల్లయ్య దమ్ములపాటి శ్రీనివాస్ శేఖర్ బాబు నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి




**బోనకల్:ప్రభాతవార్త,,** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ ను బర్తరఫ్ చేయాలని, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలు, ప్రజాతంత్రవాదులు మండల కేంద్రంలో నిరసన, ప్రదర్శన కార్యక్రమాన్ని అదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, కిలారి సురేష్ లు మాట్లాడుతూ.. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికో, ఒక మతానికో, ఒక ప్రాంతానికో, ఒక భాషాకో ప్రతినిధికాదని ఆయన ఒక విశ్వమానవుడని అన్నారు. అంబేద్కర్ .. అంబేద్కర్.. అంబేద్కర్ అనే కంటే ఏ దేవుడిని తలిచిన ఏడు జన్మలకు స్వర్గప్రాప్తి కలుగుతుందని అనే వ్యాఖ్యలు బిజెపి మతోన్మాదానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ అనే పదాన్ని అమిత్ షా చులకన మాట్లాడడం సబబు కాదని అన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను అమితాను తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు గుగులోత్ రమేష్, సీఐటీయూ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, తెల్లాకుల శ్రీనివాసరావు, పిల్లలమర్రి అప్పారావు, మరీదు శ్రీను, బిల్లా విశ్వనాధం, గుంపుల జయరాజు, ఉప్పర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు వికలాంగులకు దుప్పట్ల పంపిణీ


**చింతకాని డిసెంబర్ 22 ప్రభాతవార్త**

సేవా దృక్పథం కలిగి ఉండటం అమోఘమైనదని ఎంపీడీవో ఆర్ రామయ్య పేర్కొన్నారు మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు , అదే విధంగా చదువుకునే పిల్లలకు నోటు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో రామయ్య మాట్లాడుతూ అంబేద్కర్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో నిరుపేదలైనటువంటి వితంతువులకు వికలాంగులకు చదువుకునే విద్యార్థులకు వృద్ధులకు దుప్పట్లు ,నోటు పుస్తకాలు పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు ఇంకా భవిష్యత్తులో ఈ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలో అనేక గ్రామాల్లో నిరుపేదలైన వారిని గుర్తించి వారికి చేయూత అందించడం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు శెట్టిపోగు నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మాజీ ఎంపీపీ కోపురి పూర్ణయ్య ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడపల్లి భాస్కర్ గౌడ్ ఆ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి నాయకులు ఆలస్యం బసవయ్య జిల్లా కళాకారుల అధ్యక్షులు లక్ష్మీకాంతం మనోజ్ నరసింహారావు అనిత రాందాస్ బంజర రమేష్ తదితరులు పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# సత్యహరిశ్చంద్ర పద్యపోటీల్లో భరత్ విద్యార్థుల ప్రతిభ



**మధిర రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మధిరలోని టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం సుమిత్రా యూత్ ఆధ్వర్యంలో రెండు మండలాలస్థాయిలో నిర్వహించిన సత్యహరిశ్చంద్ర పద్య పోటీల్లో భరత్ టెక్నోస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపర్చారు. జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి తపస్వీ, ద్వితీయ బహుమతి జాహ్నవి, సబ్‌జూనియర్స్ విభాగంలో తృతీయ బహుమతి అన్విత సాధించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులను భరత్ విద్యాసంస్థల అధినేత శీలం విద్యాలత వెంకటరెడ్డితోపాటు ఉపాధ్యాయులు నాగరాజు, పద్మావతి, ప్రిన్సిపల్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్‌రెడ్డి, స్రవంతి అభినందించారు.

# అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి.



**చింతకాని... డిసెంబర్ 22 ప్రభాతవార్త ..** .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా కు బుద్ధి చెప్పాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము తెలిపారు ఆదివారం అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు మణిపూర్ ప్రాంతాన్ని రక్షించుకునే విధంగా బీజేపీ ఆధ్వర్యంలో నిరసనగా మరి ఏనాడు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగినటువంటి దాడి చేసే విధంగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్ భవనం దగ్గర బిజెపి వాళ్లకు మెజారిటీ తగ్గిన తరువాత దేశంలో అధికారం మొత్తం మాదే అనే ధోరణిలో ఉందని ఏనాడు కూడా దేశ చరిత్రలో చూడలేదన్నారు రాహుల్ గాంధీ లాంటి వారిని కూడా కేసులు పెట్టి జైలుకు పంపాలని జమిలి ఎన్నికలు పెట్టి మళ్లీ అధికారంలో రావడం కోసం ఆంధ్ర పాలిత ప్రాంతీయ పార్టీలను అడ్డుపెట్టుకొని నరేంద్ర మోడీ ఆడుతున్న నాటకం అన్నారు నరేంద్ర మోడీ నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలిపారు డాక్టర్ అంబేద్కర్ వలన రిజర్వేషన్ ప్రకారం కొంతమంది పదవుల్లో ఉంటున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వత్సవాయి రాములు నన్నక కృష్ణమూర్తి రౌతు అప్పారావు దేశ బోయిన ఉపేందర్ గడ్డం కోటేశ్వరరావు గడ్డం రమణ నక్కన బోయిన శాంతారావు పాల్గొన్నారు.



## న్యూఇరా పాఠశాల లో ఘనంగా మ్యాథ్స్ డే వేడుకలు

ఖమ్మం డిసెంబర్ 22, ప్రభాత వార్త:

జ్ఞానం, అధ్యయనమును కలిపి "గణితం" అని వ్యవహరిస్తారు. ఉద్దండులే పరిష్కరించలేని గణిత సమస్యలను తను అపార మేధా సంపత్తి తో చిటికెలో పరిష్కరించి ప్రశంశలు అందుకున్న శ్రీనివాస రామజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నాం. అత్యంత చిన్న వయస్సులో గణిత శాస్త్రంలో తనకున్న పట్టును చాటుకున్న రామానుజన్ "మ్యాథ్స్ జీనియస్" గా పేరుగాంచారు. ఆయన జీవితం ఆధారంగా "ద మ్యాన్ హు న్యూ ఇన్ఫినిటి" పేరుతో సినిమాను కూడా తీయబడినదని "మ్యాథ్స్ డే" ని పురస్కరించుకొని స్థానిక న్యూఇరా పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన మేథమేటిక్స్ వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన నిర్వహించబడినది. విద్యార్థులు పైథాగరస్ సిద్ధాంతం, త్రిభుజాలు, చతుర్భుజాలు, త్రికోణమితి, పజిల్స్, మేథమేటికల్ గేమ్స్, వృత్తాలు, వర్గ సమీకరణాలు, సంఖ్య లలో అమరికలు, సంభావ్యత వంటి అనేక అంశాలపై ఎగ్జిబిట్స్ ను రూపొందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరక్టర్ డా పి. భూమేశ్వరరావు పాల్గొని విద్యార్థులు రూపొందించిన ప్రతి ప్రాజెక్టును తిలకించి, వారు రూపొందించిన తీరు, పనిచేయు విధానం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామానుజన్ ప్రపంచానికి అందించిన గణిత మెళుకువలను విద్యార్థులకు వివరించారు. గణితం యొక్క అధ్యయనం, విమర్శనాత్మక ఆలోచనను ప్రోత్సహిస్తుంది, విశేషణాత్మక సామర్థ్యాలను పెంచుతుంది. విద్యార్థులు సమస్యలను విడదీయడం, నమూనాలను గుర్తించడం మరియు సమాచార నిర్ణయాలు తీసుకోవడం నేర్చుకుంటారు. గణితం ద్వారా సమస్య పరిష్కారం, క్రిటికల్ థింకింగ్, ఆర్థిక అక్షరాస్యత, సమయ నిర్వహణ, కాగ్నిటివ్ డెవలప్మెంట్ వంటి అంశాలపై అవగాహన వస్తుందని అన్నారు. గణిత ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



## ఖమ్మం గాలా నైట్స్ ఈవెంట్స్ పోస్టులను ఆవిష్కరించిన యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 31 నఖమ్మం గాలా నైట్స్ పేరుతో నిర్వహించబడే ఈవెంట్స్ పోస్టులను ఆదివారం యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్ చేతుల మీదుగా నిర్వాహకులు




ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గాలా నైట్స్ ఈవెంట్స్ నాన్ స్టాప్ మ్యూజిక్ , ఫుడ్ స్టాల్స్ , ఫన్ ఎంటర్టైన్మెంట్ విత్ డాల్స్ లైవ్ పెర్ఫార్మెన్సెస్ , లైవ్ దాండియా పెర్ఫార్మెన్సెస్ వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు వియూకే ప్రాంక్స్ ఉపేందర్ , సాయి కళ్యాణ్ , నజీర్ , ఖమ్మం అప్డేట్స్ పవన్ , బలరాం , దీపక్ , ప్రవీణ్ , గండికోట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

## జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం జీసస్ క్రీస్తు ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

క్రీస్తు అంటే జాలీ ప్రేమ కరుణకు ప్రతి రూపం అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ తెలిపారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు పేరం యశ్వంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ... జీసస్ క్రీస్తు బోధనలు జాలీ దయా ప్రేమ కరుణతో కూడి ఉంటాయని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, జాలీ, దయా కరుణతో ఉంటుందని అన్నారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రతి వారం బాధితుల నుండి వినతులు స్వీకరించి ముగ్గురు మత్రుల ద్వారా ఆయా శాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఒక బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. డివిజన్ స్థాయి అధ్యక్షులు వినతులు స్వీకరించి వాటికి తగు పరిష్కారాలు అయ్యే విధంగా కృషి చేస్తారనీ అన్నారు. ప్రజలు తప్పుడు ఆరోపణలు నమ్మొద్దని ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి పక్ష నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడమే పని గా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా ముగ్గురు మంత్రులు సారథ్యంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరికీ కష్టం వచ్చినా నగర కాంగ్రెస్ వారికి అండగా ఉండి సమస్యను ప్రభుత్వం దృష్టికి



పోయేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జీసస్ జీవితం జాలీ దయా ప్రేమ కరుణకు ప్రతికగా అని అన్నారు. ప్రతి ఒక్కరిపై జాలీ దయా ప్రేమ చూపించాలనేదే జీసస్ సిద్ధాంతం అని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే సిద్ధాంతంతో ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు,49 వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకురి వెంకటేశ్వర్లు, మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ బిహెచ్ రబ్బానీ, సేవదల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్,జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు విప్లవ్ కుమార్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వరరావు, నల్లమల సత్యం బాబు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు ఆనందరావు, వేజెండ్ల సాయికుమార్, గజ్జి సూర్యనారాయణ, బండి మాధవరావు, ముక్రం, జాని, శ్రీశైలం, చల్ల ప్రతిభ రెడ్డి, భూక్యా సురేష్, డివిజన్ అధ్యక్షులు షేక్ వసీం, సయ్యద్ మహమూద్, సత్యాల వెంకటేశ్వర్లు, నాగటి చంద్రం, కందుల శ్రీను, కొలికపొంగు రమేష్ బండి నాగేశ్వరరావు, షేక్ రజి, బోజెడ్ల సత్యనారాయణ,ఫరీద్ ఖాద్రీ, భూక్యా రమేష్, యడవల్లి వీరయ్య, ఆర్కే కటబతిని, పర్వత శ్రీను, వేస్త చలపతి అజ్మీరా ఉపేందర్,వెంకటేశ్వర్లు, షేక్ జాహిర్, తెజవత్ సక్రు, పాషా, తది తరులు పాల్గొన్నారు

## పేదలకు చీరలు , దుప్పట్లు పంపిణీ

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్ తండ్రి ఆధ్వర్యంలో సెయింట్ జోసెఫ్ చర్చ్ గుట్టల బజార్ నందు పేదలకు చీరలు , దుప్పట్లు పంపిణీ



చేశారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పేదలకు చీరలు దుప్పట్లు ఇవ్వడం జరుగుతుంది . అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సెయింట్ జోసఫ్ కో కేథడ్రల్ చర్చ్ విచారణ గురువులు తెలపనేని అంతోని ఈ కార్యక్రమాన్ని ఖమ్మం పిఠాధిపతులు శ్రీ సగిలి ప్రకాష్ సూచన మేరకు చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా ఫాదర్ అంతోని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేదలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా సహాయం చేయటం అనేది క్యాథలిక్ చర్చి నందు వస్తున్న సంప్రదాయం . ఏసు జన్మదిన నీ పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టటం చాలా ఆనందదాయకము అని పేర్కొన్నారు . అదేవిధంగా దేవాది దేవుని యొక్క కృపావరాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించారు . ఈ కార్యక్రమంలో రెక్టెడ్ ఫాదర్ గువ్వల ప్రవీణ్ , కమిటీ సభ్యులు చర్చి పెద్దలు పాల్గొన్నారు .

## అలరించిన సినీ సంగీత విభావరిని

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరి ంచింది తొలుత ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరి ్పంచారు. . ఈ సినీ సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు ఆదిరాజు పురుషోత్తం , రెల్లి పున్నయ్య , ఎస్వీ రమణ , ఆకుల గణపతి రాజు , సత్యానందం , ప్రకాష్ , వంజా మాలతి , సుధారాణి , శ్రీదేవి ల చే చక్కని సుమధురమైన ఘంటసాల సినీ గీతాలు ఆలపించారు



## సమగ్ర శిక్ష ఉద్యోగులు వినూత్న నిరసన..

### కలెక్టరేట్ ముందు చీపుర్లతో ఊడ్చిన ఉద్యోగులు

### సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు విమలక్క సంఘీభావం

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 22 ప్రభాత వార్త

డిసెంబర్ 22గత 12 రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరానికి ప్రజా ఉద్యమాల పోరాట వనిత విమలక్క వచ్చి సంఘీభావం తెలిపి న్యాయమైన సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ అయిన పే స్కేల్ ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనియెడల వారి ఉద్యమంలో భాగమై పోరాడుతానని ప్రకటించారు . ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు చీపుర్లతో రోడ్లు ఊడుస్తూ వారి నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య, అదనపు ప్రధాన కార్యదర్శి అనిల్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మల, మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, కార్యదర్శి కృష్ణ ప్రసాద్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.






# నగరంలో బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

## ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనస్మరణ, వరుస దొంగతనాలతో భయాందోళన లు,, భారీ బంగారు ఆభరణాలు వెండి చోరీలు,, బహుళ అంతస్తులో దుండగులురెక్కి,, పోలీసులు అదుపులో దొంగలు ?

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

ఖమ్మం నగరంలో వరుస దొంగతనాలు చోటు చేసుకున్నాయి ప్రజలు ప్రాణాల చేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటున్నారు భయం గుప్పెట్లో నగర ప్రజలు విలవిల్లాడి పోతున్నారు గతంలో ఎన్నడు లేని విధంగా ఒకేరోజు మూడు ప్రాంతాలు జరిగిన దొంగతనాలు పోలీసులకు కంటి మీద కొడుకు లేకుండా ఉంది, భారీ ఎత్తున వెండి బంగారం దొంగలు బారిన పడి దోచుకెళ్లడంతో బహుళ అంతస్తులో నివసిస్తున్న వారు కన్నీరు మున్నీరు అవుతున్నారు నగరంలో వేరు వేరు ప్రాంతాల్లో దొంగలు నిర్వహించిన రెక్కీ వల్ల కలకల సృష్టించింది రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీవో కార్యాలయ సమీపంలో ఓ దుండగుడు చోరీకి పాల్పడిన ఘటనలో ఇంటి తాళాలు పగలగొట్టి విధ్వంసం సృష్టించారు ఈ భవనంలోని నాలుగు వ అంతస్తులు నివసిస్తున్న సింగరేణి ఉద్యోగి పగలగొట్టిన ఇంటి తాళాలు సీసీ కెమెరాలు పరిశీలించగా చోరీ జరిగినట్లు పోలీసులు గుర్తించారు ఈ సంఘటనలో బీరువాలో భద్ర పరిచిన 580 గ్రాములు వెండి 398 గ్రాములు బంగారం ఆభరణాలు కొంత నగదు చోరీకి గురైంది వీటి విలువ సుమారు 12:30 లక్షలు అంచనా ఉంటుందని తెలుస్తోంది అదే భవనంలో మొదటి అంతస్తులో నివసిస్తున్న మరో ఇంట్లో సైతం రెక్కీ నిర్వహించి నప్పటికి సీసీ కెమెరాల్లో సైతం దొంగలు గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు ప్రాం తంలో జరిగిన దొంగతనాల్లో పాత నేరస్తులుగా భావిస్తున్న ఇప్పటికీ క్లోసు టీం బృందాలు వేలిముద్రలు సేకరించారు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్తఫా నగర్ లో కూడా తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు ఓ పాఠశాల సమీపంలో నివసిస్తున్న ఆర్టీ సీ ఆర్టీసీ డిపోలో కంట్రోల్ గా పనిచేస్తున్న శ్రీనివాసరావు గురుకుల విద్యాలయంలో టీచర్ భార్య ఎవరు ఇంటికి తాళం వేసి విధులకు వెళ్లారు వీరి ఇంట్లో కూడా 60 గ్రాములు బంగారం దొంగల బారిన పడినట్లు పోలీసులు గుర్తించారు ఆయా ప్రాంతంలో జరిగిన సంఘటన స్థలాన్ని శిక్షణ ఐపిఎస్ రిత్విక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ బాలకృష్ణ వీ ఉదయకుమార్ పరిశీలించారు మొత్తం మీద ఇంత పెద్ద మొత్తంలో దొంగలు హల్ చల్చేసి చోరీలకు పాల్పడడంతో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ఆందోళనలో ఉన్నారు ఇదిలా ఉండగా చోరీలకు పాల్పడిన దొంగలు పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది ఈ విషయమై ఓటౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా అలాంటిదేమీ లేదని విచారణలో ఉందని పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని చెప్పారు

## రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన జన్మదిన వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 22 ప్రభాత వార్త*

రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, మా జీ 25వ డివిజన్ కార్పొరేటర్ వడ్లబోయిన నరసింహారావు 60 వ జన్మదినం సందర్భంగా డివిజన్ ప్రజల సమక్షంలో ఆదివారం కేక్ కట్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా కాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోచదువుతున్నటువంటి 163మందివిద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష ప్యాడులు మరియు కంబాక్స్ అందజేయడం జరిగింది . అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులు , రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ...నా పుట్టిన రోజు న ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించటం చాలా ఆనందంగా ఉంది , ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించినటువంటి డివిజన్ కమిటీ సభ్యులకు నా యొక్క హృదయపూర్వక నమస్కారాలు అని తెలియజేసినారు . ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శులు, దాసరి పూర్ణ , నాగిశెట్టి రాధాకృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు బండారు శ్రీనివాస్, వడ్డే బోయిన శంకర్, రాకుండే కృష్ణ , కాజా ,కందికొండ శీను , రామిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, గంగిశెట్టి శీను , లక్ష్మణ్, ఎలగందుల శ్రీనివాస్, ఏరువా కృష్ణమూర్తి , వెంకన్న నగర ఎస్సీ సెల్ నాయకులు మార్కంపూడి నాగభూషణం , నరేష్ ,బొడ్డు మధు , మూర్తి గుజ్జర్ రవి , ముదులాగర్ శ్రీనివాస్ , గోజే శ్రీనివాస్ పాల్గొన్నారు



## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే గంగులతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 22 ప్రభాత వార్త*

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన బావ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు సిద్ధార్థకావ్యలను ఆశీర్వదించారు.ప్రముఖ విద్యావేత్తబీ.పీ.పడాల మంజువాణీల ఏకైక కుమారుడు సిద్ధార్థ పెళ్లి బండారి చంద్రమోహన్కవితల ఏకైక పుత్రిక కావ్యతో ఈనెల 14వతేదీన కొంపెల్లి ఆస్పిసియస్ కన్వెన్షన్ హాలులో ఘనంగా జరిగింది.వారి వివాహ విందు శనివారం రాత్రి రాజేంద్రనగర్ ప్రెస్టేజ్ నిర్వాణ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన బావ,ఎమ్మెల్యే కమలాకర్, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్, ఊసా రఘు తదితర ప్రముఖులతో కలిసి అక్షింతలు వేసి నూతన వధూవరులు సిద్ధార్థకావ్యలకు ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# నగరంలో టాస్క్ ఫోర్స్ పోలీస్ ఆకస్మిక తనిఖీలు,,

## తల్లిదండ్రులు పిల్లల నడవడికపై నిఘా

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 22 ప్రభాతవార్త :*

జిల్లాపోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఆదివారం ఖమ్మం నగరంలోని వివిధ ప్రాంతాల్లో టాస్క్ఫోర్స్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ముమ్మర స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు ప్రధానంగా గంజాయి సేవించి అడ్డాలు చేసుకుంటున్నా ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు టాస్క్ ఫోర్స్ ఏసిపి తోమాలరవి ఆధ్వర్యంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాలతో పాటు అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం పక్కా ప్రణాళికతో ముందస్తు చర్యలకు ఉపక్రమించారు గంజాయి కి బానిస యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దనీ అవగాహన కల్పించారు గంజాయి సేవించే వారిపై కూడా కేసు లునమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను చెడు అలవాట్లు గమనిస్తూ చూడాలని వివరించారు నగరంలోని రోటరీ నగర్ లకారం ట్యాంక్ బండ్ ఎస్బిఐటి మమత హాస్పిటల్ శాంతినగర్ చర్చి కాంపౌండ్ జహీరాపుర పార్కు ప్రకాష్ నగర్ ఎన్టీఆర్ సర్కిల్ కొత్త బస్టాండ్ సెంటర్ సరిత క్లినిక్ శారద నగర్ రైల్వే వంతెన గొల్లగూడెం పరిసర ప్రాంతాలు కళాశాల పరిసరాలు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు ఈ తనిఖీల బృందంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు తిరుపతి రామకృష్ణ సబ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ వెంకటకృష్ణ సిబ్బంది కూడా పాల్గొన్నారు

## నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో పాలాభిషేకం

*ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

ఖమ్మం పట్టణంలో ఆదివారం నాడు మయూరి సెంటర్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఖమ్మం జిల్లా నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , టి ఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి వెన్నెలక్క ల ఫ్లెక్సీ ఫోటోలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల అధ్యక్షులు



పాతకోటి నరసింహారావు మాట్లాడుతూ శనివారం రోజున జరిగిన శాసన సభ మండలలో ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నిరుద్యోగ కళాకారుల గురించి ప్రస్తావించడం జరిగిందని . గత ప్రభుత్వం ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు అన్యాయం చేశారని మండిపడ్డారు . శాసన మండల లో ప్రసావిస్తూ కళాకారులందరినీ ప్రజా ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి చట్టసభలో విన్నవించడం జరిగిందని అందుకు గాను పాలాభిషేకం చేయడం జరిగిందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కర్ష పుల్లయ్య , బొడ్డు నాగేశ్వర్ రావు , గుడిపల్లి పుల్లారావు , కొచ్చర్ల గురవయ్య , శ్రీకాంత్ , పొలూరి రాము , ఎస్కే ఫక్రుద్దీన్ , నరాటి చంద్రమోహన్ , గాదరి వెంకన్న , మాతంగి రాందాస్ , అద్దంకి నరసింహారావు , పేరాల నాగేశ్వరరావు , చేట్టి పొంగు నాగరాజు , దంతాల నారాయణ , పెద్దపాక విజయ్ , రాంబాబు , బుచ్చయ్య , ఇందు జైన్ , కాలంగి లలిత , కొమ్ము రమ తదితరులు పాల్గొన్నారు .

## డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి .... మంత్రి తుమ్మల

*ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 22 ప్రభాత వార్త*

కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ గారు, దీదిది అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ గారు, కార్పొరేటర్లు కమర్తపు మురళి గారు, మలీదు వెంకటేశ్వర్లు గారు, లకావత్ సైదులు గారు నాయకులు సాధు రమేష్ రెడ్డి గారు, పాలెపు వెంకటరమణ గారు, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు






## అమిత్‌షా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

**- మణుగూరు ఏరియా అంబేద్కర్ అభిమానసంఘం నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22 :*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మణుగూరు ఏరియా పీవీకాలనీల్ అంబేద్కర్ అభిమానసంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ అభిమానసంఘం నాయకులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావిని అవమానపరిచే విధంగా మాట్లాడడం ఎంతో బాధాకరమన్నారు. ఇప్పటికైనా అమిత్‌షా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోని బాబాసాహెబ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాస్, సీహెచ్.కాంతారావు, ఆర్.విద్యాసాగర్, శ్రీకాంత్, వి.ముత్యాలరావు, డి.వంశీ, కె.సాయివర్ష, పి.భార్గవసాయి, జాషువ, పాల్, ఈశ్వర్, అభినవ్, బి.వికాస్, డి.యశ్వంత్, అశ్విత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలి

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22 :*



పినపాక నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అవసరమైన బీటీరోడ్లు, బ్రిడ్జీలు, సైడ్‌డ్రైన్లు, సెంట్రల్‌లైటింగ్, డివైడర్ల ఏర్పాటు, రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం రాష్ట్ర ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అవసరమైన నిధులు త్వరితగతిన మంజూరుచేసేందుకు సహాయసహకారాలు అందజేస్తానని మంత్రి హామీనిచ్చినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే పాయం పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22 :*



నేడు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మధ్యాహ్నం 2గంటలకు మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలులో, 3గంటలకు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో, సాయంత్రం 4గంటలకు కూనవరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. తర్వాత సాయంత్రం 6గంటలకు మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారని తహశీల్దార్ వి.రాఘవరెడ్డి ఆదివారం తెలిపారు.

## రక్షణచర్యలు అభినందనీయం

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(ఈఅండ్ఎం) తిరుమలరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో తీసుకుంటున్న రక్షణ చర్యలు అభినందనీయమని జీఎం(ఈఅండ్ఎం) తిరుమలరావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో పర్యటించి కేసీహెచ్‌పీలో జరిగిన 55వ రక్షణ వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి ప్రతిఒక్కరు కృషిచేయాలని, సమిష్టికృషితోనే లక్ష్యాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాబ్రియేల్ రాజు, డాక్టర్ సురేష్, మహేంద్రనాద్, హనుమంతగౌడ్, వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, శ్రీనివాస్, మదన్‌నాయక్, సందీప్, రామకృష్ణ, వర్మ, నాగరాజు, సురేష్, శివకుమార్, అక్బర్‌అలీ, విజయ్‌కుమార్, కార్తీక్, నరేందర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 23ను వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలి

**- మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22 :*



సింగరేణి సంస్థ పుట్టిన రోజు డిసెంబర్ 23ను వేతనంతో కూడిన సెలవుదినంగా ప్రకటించాలని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ వైస్‌ప్రెసిడెంట్ కొడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. సిరులతల్లి సింగరేణి తెలంగాణ రాష్ట్రానికి మణిహారమని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలో ముందుకు దూసుకెళుతుందని, సంస్థ పుట్టినరోజున యావత్‌సింగరేణి కార్మికవర్గానికి వేతనంతో కూడిన సెలవు ప్రకటించాలని కోరారు.

## మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారయత్నం

**కేసు నమోదు.**

*పినపాక ప్రభాతవార్త, డిసెంబర్ 22.*

మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారయత్నం జరిపిన వ్యక్తిపై కేసు నమోదైన ఘటన మండలంలో ఆదివారం చోటుచేసుకుంది.ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చెగర్షల గ్రామానికి చెందిన తోట దుర్గయ్య (45)అదే గ్రామానికి చెందిన మానసిక పరిపక్వత లేని 23 సంవత్సరాల యువతీపై శనివారం రాత్రి వేళలో, బాధితురాలి ఇంట్లో ఎవరూ లేని సమయంలో హత్యాచారాయత్నానికి పాల్పడగా సదరు మహిళ కేకలు వేయడంతో దుర్గయ్య అక్కడి నుంచి పారిపోయాడు. అదే సమయంలో అదే గ్రామానికి చెందిన ముక్కెర శీను అనే వ్యక్తి ఘటన సమయంలో ఇంట్లోకి ఎవరూ రాకుండా కాపలాగా ఉన్నారన్నారు.ఇట్టి విషయమై బాధిత మహిళ తండ్రి ఫిర్యాదు మేరకు ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయండి

*పినపాక ప్రభాతవార్త, డిసెంబర్ 22.*

కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథంనేడు మండలంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం కోరారు.ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో ఆదివారం అయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 11 గంటలకు పొట్లపల్లి గ్రామంలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించనున్నారని,పర్యటనలో భాగంగా వాలీ బాల్ పోటీలు ప్రారంభిస్తారని అయన తెలిపారు.ఇట్టి కార్యక్రమనికి మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

*అశ్వాపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త.*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ నాలుగవ క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ప్రారంభించారు.32టీములు పాల్గొంటున్న క్రికెట్ టోర్నమెంట్ పది రోజులపాటు కొనసాగుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, సిఐ జి అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి బియ్యం వితరణ

*అశ్వాపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త.*



మండల పరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన బొడ్డోజు రామచారి తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. ఆదివారం మృతురాలి దశ దిన కర్మలు నిర్వహించేందుకు, రామాచారితో కలిసి చదువుకున్న 200001 పదవ తరగతి పూర్వ విద్యార్థులు క్వింటా బియ్యం వితరణగా అందజేసారు. తమ స్నేహితుల కుటుంబంలో ఎవరు మరణించినా పూర్వ విద్యార్థులు క్వింటా బియ్యం అందజేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో తులసి అశోక్, గంజాల శంకర్, గొడ్ల నాగేశ్వరావు, మానాది వీర రాఘవులు, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, దారపు శ్రీను, పశుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా సభ్యులకు బర్ల నాగమణి క్రిస్మస్ కానుక

*బూర్గం పహాడ్, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల ప్రింట్ మీడియా కుటుంబ సభ్యులకు పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి క్రిస్టమస్ పండగ సందర్భంగా కానుకను అందించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులకు సుమారు 25 వేల రూపాయల విలువచేసే నూతన వస్త్రాలుతో పాటు గిఫ్ట్ ను అందించారు. గత 25 సంవత్సరాల నుండి క్రిస్టమస్ పండగ సందర్భంగా సెమి క్రిస్టమస్ వేడుకల భాగంగా 150 మందికి చీరలు పంపిణీ చేస్తూ అందరి ఆదరణ పొందుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి విషయంలో ఆమె చేసిన సేవలు మండల కాంగ్రెస్ నాయకులే కాకుండా జిల్లా కాంగ్రెస్ నాయకులు కూడా అభినందించేవారన్నారు. ఒకపక్క పార్టీలో కీలకంగా పనిచేస్తూ మరొక పలు సందర్భాలలో నిరుపేదలకు అండగా ఉంటూ సేవలు చేయటం ఆనందదాయకమన్నారు. ఆమెను ప్రింట్ మీడియా తరపున ప్రత్యేకంగా అభినందించారు. మండల మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుగుణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పండగ రాములు, గౌరవ అధ్యక్షులు తోకల మోహన్ రావు, జి, ప్రవీణ్ , వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, కోశాధికారి జక్కిరెడ్డి మల్లారెడ్డి ,కార్యవర్గ సభ్యులు గోడపర్తి రాంబాబు, రమేష్ ,గాంధీ శ్రీనివాసచారి , రాము, మురళి సభ్యులు పాల్గొన్నారు.



# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**చుంచుపల్లి, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:**

ఆదివారం కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, తుళ్లూరి బ్రహ్మయ్య, కోనేరు చిన్ని, ఐఎన్టియుసి వైఎస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మాట్లాడుతు సర్వమత సారాంశం ఒక్కటేనని మనుషులను ప్రేమించి, ఆదరించి ఆదుకోవడమేనన్నారు. సర్వమత సారాంశం ఒక్కటే అనే విధంగా క్రిస్టియన్ పాస్టర్ లతో పాటు, పలువురు పూజారులు, మోలానాలతో ప్రార్థన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏసును స్తుతిస్తూ ప్రార్థనలు చేశారు. ఏసు బోధనలతో శాంతియుత జీవనం గడపాలని పాస్టర్లు సూచించారు. క్రైస్తవులకు బైబిలే భక్తి మార్గం చూపిస్తుందని, ప్రభువు చెప్పిన మాటలను పరిగణలోకి తీసుకుని ఆచరణలో పెట్టాలన్నారు. కులమతాలకు అతీతంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని ప్రజలందరికి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ భాగం హనుమంత్ రావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కౌన్సిలర్లు తలుగు అనిల్, సత్యభామ, పరమేష్ యాదవ్, బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, బాల పాసి, పూనెం శ్రీనివాస్, వజ్జా చందు, మైనారిటీ గౌస్, జానీభాయ్, జయప్రకాష్, వెంకట్ యాదవ్, పెనగడప నాగారాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు సత్యనారయణరెడ్డి, మతిన్, రాము, కుంచం వెంకట్, జయసూర్య, శ్రీకాంత్, శివ, సందీప్, కున్సోత్ కిషన్, బోదాసు కనకరాజు, అజ్మీరా మంగ్య, మహిళా నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, రమాదేవి, రుక్మిణి, శాంతి, స్వాతి రెడ్డి, స్వప్నరెడ్డి, హేమారెడ్డి క్రిస్టియన్, మైనార్టీ, హిందు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఇందిరమ్మ మోడల్ ఇంటికి భూమి పూజ




**టేకులపల్లి, ప్రభాతవార్త:**

మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటికి ఈనెల 23న ఉదయం 11 గంటలకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం. కనకయ్య, భూ పూజ చేస్తారని మండల తాసిల్దార్ నాగ భవాని తెలిపారు. మండలంలోని 36 గ్రామపంచాయతీలలో ని ప్రజలు ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తు మేరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన వారికి ఇండ్లు మంజూరు చేస్తారన్నారు. ప్రజల గమనించాలని కోరారు. మండల పరిధిలోని మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## లారీయార్డ్ లో స్వచ్ఛభారత్



**బూర్గం పహాడ్ డిసెంబర్ 22,ప్రభాతవార్త:**

సారపాక బిపిఎల్ ఈస్ట్ గేటు దగ్గరలో ఉన్న లారీయాడ్ లో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు .గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉండడం వల్ల స్థానిక ప్రజలు రోజూ ఉదయం 5 గంటల నుండి 7:00 వరకు వాకింగ్ చేస్తూ ఉంటారు అదే విధంగా చిన్నారులు కూడా క్రికెట్ ,ఫుట్బాలు, చిన్న చిన్న ఆటలు ఆడు కుంటూ ఉంటారు. అటువంటి స్థలంలో సాయంకాలం, రాత్రి అయితే చాలు చాలామంది ఆకతాయిలు, మద్యం ప్రియులు, అచ్చట మద్యం సేవిస్తూ, మటన్ చికెన్ ఇతర ఆహార పదార్థములు తింటూ, మద్యం సీసాలను విసరవేస్తూ పగలగొడుతూ ఆ పరిసర ప్రాంతమంతా అపరిశుభ్రంగా చేసి వెళుతూ ఉంటారు .ఈ విధంగా ఉండటం వల్ల చాలాసార్లు వాకర్స్ కు, ఆటలు ఆడుతున్న చిన్నారులకు చాలాసార్లు గాజు ముక్కలు గుచ్చుకొని రక్తం కారే సందర్భాలు చాలా ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చిన్నారులు, వాకర్సు రెండో విడత స్వచ్ఛభారత్ ఉదయం పరిసర ప్రాంతం అంతా దట్టమైన పొగ మంచుతో మూసివేసిన కూడా లెక్కచేయకుండా లారీయార్డ్ ఆవరణ అంతా అక్కడక్కడ పగిలిన సీసాల ముక్కలను, చెత్తాచెదారమును ఒకచోటకు చేర్చి మంట వేసినారు. బాటసారులకు అక్కడ ఉన్న ముళ్ల పొదలను శుభ్రం చేశారు. స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించారు . ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ అల్పాహారాన్ని, మంచినీటిని సాకేతపురి వర్తక సంఘం వారు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉజ్వల్, గణేష్, రోహిత్, కార్తీక్, అభినవ్ శ్రీరామ్, ఆశిక్, బాజీ, వీరితో పాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ సభ్యులు, స్వయం సేవకులు: గోపి కిషోర్, నాగభూషణ శాస్త్రి, సంతోష్, ఎం.వి .సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### మల్టీ పర్పస్ విధానం రద్దుకై పోరాడుదాం




**టేకులపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు టేకులపల్లి మండల నిర్మాణ జనరల్ బాడీ ఆదివారం టేకులపల్లి మండల



కేంద్రంలో ఈసం మహేష్ అధ్యక్షతన జరిగింది సంఘం జెండాను ఐఎఫ్టియు సీనియర్ నాయకులు మూడు బిచ్చు ఎగరవేశారు. అనంతరం జనరల్ బాడీలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టంగి వెంకన్న ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి జిల్లా అధ్యక్షులు తోరేటి నాగేశ్వరరావు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు డి ప్రసాద్ మాట్లాడుతూ..... గ్రామ పంచాయితీ వర్కర్స్ ను మల్టీపర్పస్ విధానంతో ఎట్టి చాకిరి చేయించుతున్నారని వారి పనికి తగ్గ వేతనం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దోబూషులడుతున్నదని అన్నారు .కేటగిరీల వారీగా పనిని కేటాయించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాటి వెంకటేశ్వర్లు ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మోతుకూరి మల్లికార్జున్ రావు.. చారి. అశోక్. ఎర్రయ్య .సురేష్. జినక ప్రసాద్. తావూరియా. భూక్య లింగ లక్ష్మయ్య..బాబు మూడు బిచ్చు ఈసం సంపత్ .టిపిటిఎఫ్ జిల్లా నాయకులు సరికొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### వెంకటేష్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని కోయగూడెంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన భూక్యా వెంకటేష్ ను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సన్మానించిన వారిలో నాయకులు భూక్యా సర్దార్, బానోత్ రవి, నర్సింగ్ సుదీప్ లు ఉన్నారు.

# విద్యా వనరుల కేంద్రంలో స్తంభించిన పనులు



**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల విద్యావనరుల కేంద్రంలో పనులన్నీ స్తంభించాయి. సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 16 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుండటంతో ఈ పరిస్థిత నెలకొంది. పాఠశాలల నిర్వహణ కోసం అవసరమైన నివేదికలు మండలాల నుండి క్రోడీకరించి జిలా ్ల కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. ప్రస్తుతం మండల విద్యాధికారి ఒక్కరే పనిచేయడంతో ఇటు నివేదికలు సేకరించేవారు లేక అటు కార్యాలయంలో తీసుకునేవారు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. మద్యాహ్నాభోజన కార్మికులకు బిల్లులు చేసే క్లర్క్ కం కంప్యూటర్ ఆపరేటర్‌లు సమ్మె చేస్తుండటం వలన ఆ పనులు కూడా స్తంభించిపోయాయి. పాఠశాల సముదాయాలలో అంతర పాఠశాలల నిర్వహణను పర్యవేక్షిస్తూ వివిధ నివేదికలు సేకరించి మండల స్థాయికి చేరవేసే కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సహాయకారిగా ఉండే క్లష్టర్ రిసోర్స్ పర్సన్‌లు పాఠశాల స్థాయిలో పార్ట్ టైమ్ ఇన్ స్ట్రక్టర్‌లు, మండల కార్యాలయంలో పనిచేసే మెజెంజర్‌లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్‌లు, సిసిఓలు, భవిత కేంద్రాలను నిర్వహించే ఐఇఆర్‌పిలు సుదీర్ఘకాలంగా అతితక్కువ వేతనాలతో పనిచేసే తమకు సమాన పనికి సమాన వేతనం కావాలని తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని కోరుతూ సమ్మె చేస్తున్నారు. వీరి పనులను చేసేందుకు ప్రత్యామ్నాయంగా ప్రతీ మండ విద్యావనరుల కేంద్రంలో ఒక ఉపాధ్యాయుడిని నియమిచిప్పటికి ఈ పనులన్నీ తెలియక వారు కూడా చేతులెత్తేస్తునాన్రు. సిఆర్‌పిలు, ఎంఐఎస్ లు సమ్మెలో కొనసాగుతుండటంతో దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా ఒకే దేశం ఒకే విద్యార్థి ఐడి పేరుతో నిర్వహిస్తున్న ఆధార్ ఐడి జనరేషన్‌పనులు ముందుకు సాగడం లేదు. ఈ విషయంలో మండల విద్యాధికారులపై అధికారులు ఒత్తిడితెస్తున్నప్పటికి వారు ఏమీ చేయలేక పోతున్నామని వాపోతున్నారు. ఆధార్ అప్‌డేషన్ మద్యాహ్నాభోజన హాజరు యాప్, పాఠశాల విద్యార్థుల ఫేషియల్ రికగ్నేషన్ హాజరు పనితీరు వంటి పనులన్నీ ఆగిపోయాయి. కనీస వేతనాన్ని ఇవ్వాలని, మహిళ ఉద్యోగులకు 180రోజుల వేతనంతో కూడిన ప్రశూతి సెలవులు ఇవ్వాలని, పాఠశాల పర్యవేక్షణ కోసం టూర్ చేసే సిఆర్‌పిలకు టిఎ డిఎలు ఇవ్వాలని, ఫోన్ బిల్లులు ఇవ్వాలని వీరు కోరుతున్నారు. ప్రభుత్వం వీరిపట్ల సానుకూలంగా స్పందించి వీరి డిమాండ్‌లను నేరవేర్చితేగాని మండల విద్యావనరుల కేంద్రాలలో పనులు సాగవని ఉపాధ్యాయులు అంటున్నారు.

**ముఖ్యమంత్రి హామీని నెరవేర్చాలి: సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి: చందూలాల్ భట్టు**



గత సంవత్సరం మేమంతా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నప్పుడు వరంగల్‌లో మా శిబిరానికి పిసిసి అధ్యక్ష హోదాలో వచ్చిన నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే వంద రోజులలో మిమ్ములను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారరని ఆ హామీని నెరవేర్చాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి చందూలాల్ భట్టు పేర్కొన్నారు.

**సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి: కె సోమరాజు(సిఆర్‌పి)**



ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న మాకు అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అలా కాకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సిఆర్‌పి కె సోమరాజు ప్రభుత్వాన్ని కోరారు.

**రెగ్యులర్ చేయాలి: మాడి రమేష్ (ఎంఐఎస్ కోఆర్డినేటర్):**



సుదీర్ఘ కాలంగా తక్కువ వేతనాలతో తాము పనిచేస్తున్నామని ప్రభుత్వం మా పట్ల సానుకూలంగా వ్యవహరించి మా ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, అంత వరకూ బేసిక్ పే ఇస్తూ టైం స్కేల్ మంజూరి చేయాలని అశ్వారావుపేట ఎంఐఎస్ కోఆర్డినేటర్ మాడి రమేష్ కోరుతున్నారు.

# అశ్వారావుపేట వార్త



**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## సిపిఎం జిల్లా కమిటీలో మండలం నుండి ఇరువురు ఎంపిక

**దమ్మపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**





సిపిఎం జిలా ్ల న ూ త ూ న కార్యవర్గంలోకి మండలానికి చెందిన ఇరువురు ఎంపిక కావడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం జిల్లా 3వ మహాసభ ఇల్లందు పట్టణంలో 20,21 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగాయి. ఈ సభలో వరుసగా 3వ సారి పిట్టల అర్జున్ జిల్లా కమిటి సభ్యునిగా, మోరంపూడి శ్రీనివాసరావును మొదటి సారిగా జిల్లా కమిటీలోకి తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలో పిట్టల అర్జున్ మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరిగిన మహాసభలలో రానున్న కాలంలో పాలకవర్గాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ శ్రామిక, కార్మిక రైతాంగ కష్టజీవలందరిని సమైక్య పరచి ఉద్యమాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయడం కోసం తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర, జిల్లా కమిటీల నిర్ణయాలను వివిధవర్గాల్లోకి తీసుకువెళ్ళడాని కోసం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రానున్న కాలంలో పోరాటాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని తెలిపారు.

## హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా 50 వసంతాల రజతోత్సవం

**దమ్మపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**






మండల కేంద్రం దమ్మపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. పాఠశాలలో 1973-74 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల 50 వసంతాల రజతోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఆ బ్యాంచ్‌లో 11



మంది కాగా వారిలో ఇద్దరు మరణించగా 9 మంది విద్యార్థులు, వీరితో కలిసి కొన్ని క్లాస్‌లు చదివిన విద్యార్థులు కుటుంబ సభ్యులు, మనవళ్ళు, మనవరాళ్ళతో రోజంతా సంతోషంగా గడిపారు. 50ఏళ్ళ ముచ్చట్లు నెమరవేసుకుంటూ పలు రకాల ఆట పాటల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. ఇదిలా ఉండగా గురువులైన వసంతరావు, ప్రసాదరావు, లక్ష్మినారాయణ,అంజయ్య, ముక్తేశ్వరావు, రామబ్రహ్మంలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పసుమర్తి మల్లిఖార్జునరావు, రావెల్లి అంజయ్య, సిహెచ్ సూర్య నారాయణ, స్వర్ణ కుమారి, వై లక్ష్మి, ఎం సులోచన, శివాజీ, పెదబాబు, చినబాబు, ఎలికే నాగేశ్వరావు, సత్యనారాయణ, చక్రధర్‌రావు, ఉదయ్ భాస్కర్, కక్కిరాల వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపుడి లో ఉచిత చక్రసిద్ధ వైద్య శిబిరం విజయవంతం





**జూలూరుపాడు, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:**

గుండెపుడి గ్రామంలో ఆదివారం చక్రసిధ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చక్రసిద్ధ ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది . ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శిబిరాన్ని ప్రారంభించారు ప్రాచీన వైద్య విధానాల ద్వారా ప్రజలకు వైద్యాన్ని అందించాలనే మంచి ఉద్దేశంతో గుండెపుడి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడంసంతోషంగా ఉందన్నారు ఎటువంటి మందులు ఆపరేషన్ లేకుండా ప్రాచీన చక్ర సిద్ధ వైద్యం ద్వారా ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన డాక్టర్ సత్య సింధుజ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డాక్టర్ సత్య సింధుజ మాట్లాడుతూ, ప్రాచీన కాలం నాటి చక్ర సిద్ధ వైద్యం ఇప్పటివరకు పట్టణాల్లో ఉన్న ప్రముఖులకే వైద్యం పరిమితమైనదని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చక్రసిద్ధ ద్వారా వైద్య సేవలను అందించేందుకు గుండెపుడిలో కాళ్లూరు జగదీష్ కుమార్ ప్రోత్సా హంతో చక్రసిద్ధ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిబిరానికి వైద్యం కోసం వచ్చిన వారి వివరాలను సేకరించి వారికి తగు సలహాలు సూచనలు అందజేశారు తిరిగి నెల రోజుల్లో మరొకసారి శిబిరాన్ని ఏర్పాటు చేస్తామ న్నారు కార్యక్రమంలో కాళ్లూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ , కాళ్లూరు,జగదీష్ కుమార్, దుద్దుకూరి మధుసూదన్ రావు కాళ్లూరు ప్రవీణ్, గిరి శంకర్, కొమ్మినేని పాండురంగారావు, శ్రీనివాస ూర్తి, శంకర్ ,దిలీప్ కుమార్ చక్ర సిద్ధ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో వెంకట స్వామి వర్ధంతి కార్యక్రమం



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:**

మాజీ కేంద్ర మంత్రి జి వెంకట స్వామి వర్ధంతి వేడుకలను స్థానిక వ్యవసాయ కళాశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట స్వామి చిత్రపటానికి బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో వెంకట స్వామి చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. అదే విధంగా కేంద్ర మంత్రిగా ఆయన కార్మికులకు, బడుగు బలహీన వర్గాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ పి రెడ్డిప్రియ, డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ లక్ష్మన్ పాల్గొన్నారు.

## మహేష్‌కుమార్‌గౌడ్‌కు పాలాభిషేకం

**మిర్యాలగూడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

నియోజకవర్గ కళాకారుల కమిటి అధ్వర్యంలో అదివారం పిసిసి అధ్యక్షులు, మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉద్యమ నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర నాయకులు రామకమల్‌హాసన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించిన నిజమైన కవులను, కళాకారులను గత బిఆర్ఎస్ ప్రభుత్వంవిస్మరించిన కళాకారులకు ఈ ప్రభుత్వం ఊపిరి పోస్తుందన్నారు.

# రుణమాఫీ ధర్నాకి రైతులు తరలిరావాలి



కొణిజర్ల డిసెంబర్ 22 ప్రభాత వార్త : తెలంగాణ ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఏలాంటి మినహాయింపు లేకుండా పూర్తి చేయాలి అని సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కు రైతులు తరలి రావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొణిజర్ల మండలం చిన్న గోపతి గ్రామం లో రుణమాఫీ పై రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ కోసం ఖమ్మం జిల్లా లో లక్ష మంది రైతులు ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది అని అన్నారు, ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి అయింది అని ప్రచారం చేయడం సరికాదని అన్నారు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఏలాంటి మినహాయింపు లేకుండా బ్యాంకు లో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ పూర్తి చేయాలి అని సోమవారం జరిగే ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతు ధర్నా జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు బోయినపల్లి శ్రీనివాసరావు, లింగాల చిన్న దానయ్య, బుర్రి గోపయ్య, బల్లమాల యెహాన్,బండారు వీరభద్రం, బుర్రి కోండయ్య, బండారు ఆదినారాయణ, నరసింహారావు, బండారు మల్లయ్య, లింగాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# వైరా లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో నిత్యావసర క్రిస్టమస్ వేడుకలు,

వైరా, డిసెంబర్22,ప్రభాతవార్త: వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్స్ చింతలపూడి వెంకటేశ్వరరావు తోటకూర శ్రీకాంత్ సంయుక్త ఆధ్వర్యంలో క్రిస్టమస్ పండుగ సందర్భంగా డిస్ట్రిక్ట్ జీఎస్టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు జోన్ చైర్మన్ వుంద్రు వరలక్ష్మి ఆర్థిక సాయంతో సుమారు 50 మంది వృద్ధులకు నిత్యవసర సరుకులను అందించారు. క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ





పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలోనే లాగానే ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ పండుగను ప్రజలు అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని తెలిపారు. క్రైస్తవులకు ముఖ్యమైన పండుగ క్రిస్మస్ అని యేసుక్రీస్తు పుట్టినరోజును క్రైస్తవులు పండుగ చేసుకుంటారని, యేసుక్రీస్తు జన్మదిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగ ఎంతో పవిత్రమైందని, యేసు జన్మించి ఇప్పటికి రెండువేల సంవత్సరాలు దాటిపోయిన ఆయనను కరుణారసమూర్తిగా దయామూర్తిగా భావించి నితనయం భక్తజనులు ప్రార్థన చేస్తారని తెలిపారు. క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకుంటారని, శాంతి, సంతోషం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని, సాటి మనిషిపై దయా, కరుణ, జాలి ఉంటూ మన జీవనాన్ని కొనసాగించాలని ఆయన బోధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆయన చూపెట్టిన మార్గంలో నడుస్తూ ఆదర్శంగా జీవించాలని హితవు పలికారు. అనంతరం క్రిస్మస్ సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి డాక్టర్ కాపా మురళీకృష్ణ లయన్స్‌క్లబ్‌ల సభ్యులు చేతుల మీదుగా నిరుపేదలకు నిత్యం సరుకులు పంపిణీ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్‌రావు, క్లబ్‌ల సెక్రటరీలు అబ్బూరి రమేష్, జాల పుల్లారావు, కోశాధికారులు మరికంటి రాంగోపాల్, ఉయ్యూరి రామకృష్ణ, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, చింతోజు నాగేశ్వరరావు,



కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, గద్దె నీరజ, గంగవరపు కిషన్, జాల మహాలక్ష్మి, డాక్టర్ రవిచంద్ర, వుంద్రు అజయ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో
# కుట్టుమిషన్‌లు, ఆర్థిక సాయం అందజేత

వైరా, డిసెంబర్22,ప్రభాతవార్త: గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా డిస్ట్రిక్ట్ జీఎస్టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ వుంద్రు వరలక్ష్మి ఆర్థిక సాయంతో, వైరాకి చెందిన మోదుగు రత్నకుమారి, వి.రాజేశ్వరి అనే ఇద్దరు మహిళలకు కుట్టుమిషన్లు అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన అజీమ్‌కు వైద్యఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు అనేక మందికి కుట్టుమిషన్‌లు,ట్రై



సైకిళ్ళు విద్యార్థులకు ఆర్థిక సహాయం నిరుపేద విద్యార్థులకు రాయితీతో లాప్టాప్‌లు కూడా అందించామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం మురళీకృష్ణ సభ్యుల చేతుల మీదుగా కుట్టుమిన్‌లు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, గ్రేట్ విజన్



క్లబ్ సెక్రటరీ జాలా పుల్లారావు, కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, డాక్టర్ రవిచంద్ర, గంగవరపు కిషన్, జాలా మహాలక్ష్మి, వుంద్రు అజయ్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడిన పివి రావు



కారేపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆనాడు ఐపీఎస్ గా పనిచేస్తున్న క్రమంలో ఎస్సీలను విడదీసి ప్రయత్నం చేస్తున్నారని ఉద్యోగానికి రాజీనామా చేసిన వ్యక్తి పివి రావు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు వచ్చింది సింగరేణి మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు రావు 19వ వర్ధంతిని పురస్కరించుకొని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన పివి రావు స్థూపం వద్ద నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు సోమందల రాములు మాల మహానాడు జెండాని ఆవిష్కరించారు ఈ సందర్భంగా తలారి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కువ్యతిరేకంగా పోరాటం చేసిన పోరాటంలో తన ప్రాణాలను సైతం ఉద్యమానికి అంకితం చేసిన వ్యక్తి అన్నారు అలాంటి గొప్ప నాయకుడికి నివాళులు అర్పించడం ఎంతో బాధాకరం అని తన కుటుంబం సైతం వదులుకొని పోరాటాలు చేసినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో పొక్కిలీ యుగంధర్ తులసి మొగ్గ శ్రీరాములు సోమందుల నాగరాజు మేదరి టోనీ గేటు కారేపల్లి గ్రామ శాఖ నాయకులు కందుల సామేలు తడికమల్ల వెంగయ్య నందనూరి సురేష్ తొగర రమేష్ పప్పుల నిర్మల సోమందుల వెంకటేశ్వర్లు తోగర శ్రీను రాంబాబు చెవుల అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షాపైఎస్సి ఎస్టీ అస్ట్రాసిటీ కేసు నమోదు చేయాలి



కొణిజర్ల డిసెంబర్ 22 ప్రభాత వార్త : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని భారత పార్లమెంట్ సాక్షిగా అవమానించిన హోం మంత్రి అమిత్ షాను మంత్రివర్గము నుంచి వెంటనే భర్త రఫ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ యర్ర బాబు డిమాండ్ చేశారు.ఆదివారం కొణిజర్ల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ భారత దేశ 150 కోట్ల సకల జనుల అన్ని వర్గాల ఆరాధ్య దైవం అయిన అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది కార్తిస్తున్న మహానీయుడిని బిజెపి ప్రభుత్వంలో అమిత్ షా నియంత లా వ్యవహరిస్తూ భారత రాజ్యాంగాన్ని మార్చి,మనుధర్మాన్ని ప్రవేశపెట్టాలని ప్రయత్నం చేస్తుందని విమర్శించారు, అమిత్ షా మాటలు వెనుక మతతత్వ మతోన్మాద కుట్ర దాగి ఉందని ఆరోపించారు.అమిత్ షా వెంటనే నైతిక భాద్యత వహించి వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని,లేకుంటే మంత్రివర్గము నుంచి తొల గిం చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తండు సోమయ్య, ఏఐటియుసి నాయకులు గొడ్డు గొర్ల శ్రీను,ఎస్.కె రజాక్, బన్నె నాగేశ్వరరావు, ఏగినాటి శ్రీను, మిట్టపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి బిజెపి కుట్ర

## సత్తుపల్లిలో అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ

సత్తుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త

భారతదేశాన్ని నాటి బ్రిటిష్ పాలకుల 200 సంవత్సరాల పాలను దేశము నుంచి తరిమికొట్టి కులమతాలకు అతీతంగా అందరూ ఏకమైజీవిస్తున్న ఈ దేశాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విచ్ఛిన్నం చేయాలని చూస్తుందని అఖిలపక్ష పార్టీ నేతలు కేంద్ర పాలన పై తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని, బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అన్ని దేశాలు గౌరవిస్తున్నాయని, ఆర్ ఎస్ ఎస్, బిజెపి,ముసుగులో కేంద్ర హోం శాఖ మంత్రి



అమీషా కుల మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నాడనిఅఖిల పక్ష పార్టీ నేతలు ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాతబిఆర్ అంబేద్కర్ పట్ల పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు




చేయటాన్ని నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో అఖిలపక్ష పార్టీలైన కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, ఎంఎల్ పార్టీ,ల ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించి నిరసన తెలిపారు. అనంతరం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సిపిఐ దండు ఆదినారాయణ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య వుడతనేని అప్పారావు సిపిఎం పాండు ఎంఎల్ పార్టీ ఏ శరత్ ల కేంద్ర హోం శాఖ మంత్రి అమీషాను పదవి నుండి బర్తరపు చేసి బిజెపి పార్టీ నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. భిన్న మతాలకు నిలయమైన భారతదేశంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైన్లు పలు మతాలవారు భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటూన్న ఈ దేశాన్ని ఆర్ఎస్ఎస్ ముసుగులో మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని ఈ విధానాన్ని తీవ్రంగా ఖండించారు. హోంమంత్రి అమీషా పార్లమెంట్లో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం నుండి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం హోం మంత్రి అమీషా దిష్టిబొమ్మను రింగ్ సెంటర్లో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దూదిపాళ్ల రాంబాబు మందపాటి పద్మావతి జ్యోతి కంటే నాగలక్ష్మి కమల్ పాషా ఎస్ చంద్రశేఖర్ రెడ్డి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు పలు పార్టీలకు చెందిన నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

## మహిళలకు రక్షణ చట్టాలు చేయాలి

**- ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి**



పెనుబల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మహిళలకు రక్షణ చట్టాలు చేయాలని ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి అన్నారు. ఆదివారం స్థానిక సూర్యనారాయణ భవనంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పెనుబల్లి మండల కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళల హక్కుల రక్షణ కోసం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ద్వారా అనేక పోరాటాలు చేయడానికి సన్నద్ధం అవుతున్నామని అన్నారు. మహిళలపై జరుగుతున్న కృత్యాలను ఎండగట్టాలని, పెనుబల్లి మండలంలో విస్తారంగా గ్రామ కమిటీలు వేస్తామని, జనవరి సంక్రాంతికి మహిళల్లో పోటీతత్వాన్ని లేపడం కోసం ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో మహిళా సంఘం నాయకులు ఎం. లక్ష్మి, విజయకుమారి, వసుంధర, జి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం, కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



పెనుబల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని అవమానించడం పట్ల సిపిఎం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వేర్వేరుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం ఎదుట సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి సభ్యులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు, చిమట విశ్వనాథం, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బెజవాడ సాయిశేషు, కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కేసరి శ్రీనివాసరెడ్డి, మిట్టపల్లి కిరణ్, గోదా చెన్నారావు, మాలోతు రాధాకృష్ణ, మేకతొట్టి కాంతయ్య, కాకా వెంకటేశ్వరరావు, కమలాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మట్టా దయానంద్ ఆశీర్వాదాలు, పరామర్శలు

కల్లూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆదివారం కల్లూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా లింగాల గ్రామంలో తాళ్ళ వెంకటేశ్వరరావును వారి నివాసంలో కలుసుకుని ఆరోగ్య వివరాలు





తెలుసుకొని పరామర్శించారు. అలాగే ముచ్చారం గ్రామంలో సాధం నరసింహారావు, దుర్గా రాణిల కుమార్తె జ్యోతిక, కుమారుడు అభినయ్ గౌతమ్ నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. అలాగే కల్లూరు ఎన్ఎస్‌పి రోడ్డులో గల శ్రీ మారెమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమంలో, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కల్లూరు శ్రీ



సంతాన వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్త దారా రంగ (కాంగ్రెస్ రంగ) తండ్రి దారా గాంధీని వారి నివాసంలో కలుసుకుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, దారా శ్రీను, కల్లూరు పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ 25,116 విరాళం



సత్తుపల్లి డిసెంబర్ 22 ప్రభాత్ వార్త

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి ఏడవ వీధిలో నిర్మిస్తున్నటువంటి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించటానికి దాతలు ముందుకొస్తున్నారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ శివకృష్ణ సతీమణి గేదల వాసవి మరియు శ్రీ లక్ష్మణ దాసు శ్రీమతి రేణుక కుటుంబ సభ్యులు నిర్మితమవుతున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి త్వరగా ఆలయ నిర్మాణాలు పూర్తి చేయడానికి తమ వంతు సహాయంగా ముందుకు వచ్చి రూ 25, 116 ఆలయ కమిటీకి అందజేయడం జరిగింది. దేవాలయ నిర్మాణ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున ప్రధాన కార్యదర్శి ఉబ్బల వెంకటేశ్వరరావు దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ విరాళం అందించిన కృతజ్ఞతలు తెలిపి స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించడం జరిగింది.

## మున్సిపల్ ఉద్యోగి మృతి పట్ల చైర్మన్ సంతాపం



సత్తుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త

సత్తుపల్లిమున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న తోట గణేష్(27) ఆదివారంమృతి చెందాడు. సమాచారం తెలియగానే మున్సిపల్ కార్యాలయంలో గణేష్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ కుసం పూడి మహేష్ ఆధ్వర్యంలో కమిషనర్ రవిబాబు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆకస్మికంగా మృతిచెందిన గణేష్ ఆత్మకు శాంతించాలని ఆయన కుటుంబానికి చైర్మన్ మహేష్ కమిషనర్ రవిబాబు కౌన్సిలర్లు షేక్ చాంద్ పాషా నరుకుల శ్రీనివాసరావు పర్వత నేనీవేణు కార్యాలయ ఉద్యోగులు తదితరులు సానుభూతి తెలిపారు.

## ఏఐటీయుసీ ఆధ్వర్యంలో హైదరాబాదు లో మహాసభ లు

సత్తుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నిర్మాణ మహాసభ ఏఐటి యు సి రాష్ట్ర కార్యాలయంలో జరుగుతున్న ఈ సభలకు మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి రాష్ట్ర నాయకులు నిమ్మ టూరు రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళలు తరలి వెళ్లారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ మహాసభలకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రభావతి పూసి సీతమ్మ చంటమ్మా రాజుని సీత తదితర మహిళలు మహాసభలకు తరలి వెళ్లారు.

## సమస్యలపై స్పందించే సీపీఐకే ప్రజా మద్దతు

**- కూనంనేని సమక్షంలో 60 కుటుంబాలు సీపీఐలో చేరిక**



*కొత్తగూడెం, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారానికి అనునిత్యం శ్రమిస్తున్న సిపిఐకి రోజు రోజుకి ప్రజాదరణ పెరుగుతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.



పాతకొత్తగూడెం ఏరియా 2, 3, 4వార్డులకు చెందిన 60 కుటుంబాల వారు విద్యానగర్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో కూనంనేని సమక్షంలో సిపిఐలో చేరారు, వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, బస్తేలను అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎర్ర జెండావైపు ఆకర్షితులవుతున్నారని, దీన్ని చిరస్థాయిగా నిలుపుకుంటామన్నారు. నూతనంగా పార్టీలో చేరుతున్న నాయకులు ప్రజా క్షేత్రంలో పని చేయాలని, ప్రజల్లో మమేకమైతేనే పార్టీకి మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. భవాని, నాగేంద్ర, మందా గణేష్, నరేష్ తదితరుల నేతృత్వంలో 60కుటుంబాలవారు సిపిఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిలారు ప్రసాద్, కొండా స్వామి, యాంద్ర మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా వస్త్రదానం



*కొత్తగూడెం, డిసెంబర్ 22 - ప్రభాతవార్త:*

క్రిస్మస్ సందర్భంగా కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వస్త్ర దానం పంపిణీ చేశారు. రుద్రంపూర్ సెయింట్ పీటర్స్ చర్చ్ క్రిస్మస్ సందర్భంగా కోనేరు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు వస్త్ర దానం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని పాల్గొని



వీటిని అందించారు. అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ చర్చ్ రుద్రంపూర్ చర్చి ఫాదర్ అనిల్ బాబు,సెక్రటరీ రతన్ రాజు, సుందర్ రాజు,అదిరయ్య, సైమన్,కాంగ్రెస్ నాయకులు , గ్ఢ్బు,ముగితే కరుణాకర్,రావి రాంబాబు,గూగుల్లోతు కృష్ణ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి చిత్రపటంలకు పాలాభిషేకం



*నేలకొండపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో భూసమస్యలకు శాశ్విత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూపొందించిన నూతన భూభారతి రెవెన్యూ చట్టంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటంలకు నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ భూభారతి చట్టాన్ని తీసుకురావడం వలన సన్న, చిన్నకారు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం కొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, కడియాల శ్రీనివాసరావు, రాయపూడి నారాయణరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, గుండా బ్రహ్మం, వజ్జ రమ్య, పులిమి నిర్మలారెడ్డి, ఎస్‌కే.ఖాజామియా, వడ్డె జగన్, నల్లాని మల్లిఖార్జున్‌రావు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, గోళ్ళ శ్రీనివాసరావు, వజ్జ శ్రీనివాసరావు, కొమ్మూరి నరేష్, తుమ్మ ధనమూర్తి, కడియాల నరేష్, చిన్నంశెట్టి రాంబాబు, ఎస్‌కే.సుభాన్‌మియా, ఐతనబోయిన శ్రీనివాసరావు, జాన్‌రెడ్డి, గండు మహేష్ పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో కామేపల్లి విద్యార్థులకు జిల్లా స్థాయి బహుమతులు



*కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

గురు దక్షిణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి 2024-25 సైన్స్‌క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయి ద్వితీయ బహుమతిని కామేపల్లి గీతాంజలి విద్యాలయంకు చెందిన 10వ,తరగతి విద్యార్థిని షేక్ సల్మా ఇన్సియా,9వ,తరగతి విద్యార్థి నాగుబండి లక్ష్మీనర్సింహ అందుకున్నారు.ఆదివారం విద్యాలయంలో కరస్పాండెంట్ అమిరినేని దయా నంద్, విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు అమిరినేని దయానంద్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో రాణించే విధంగా తగిన తర్ఫీదు ఇస్తామని అన్నారు.మరిన్ని అంశాల్లో జిల్లా స్థాయి పోటీలతో పాటు విద్యలో తమ విద్యాలయం విద్యార్థులు ప్రతిభ కనబరిచే విధంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

## లాడ్జీలో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



పట్టణంలోని చప్టా దిగువ నందు గల న్యూ శరణం రెసిడెన్సీ అనే లాడ్జీలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని మరణించిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ... పాల్వంచలోని దివ్యాంగుల కాలనీకు చెందిన పద్దం వీరస్వామి అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, ఇతని తండ్రి పేరు జయరాజు, ఇతనికి పెండ్లి అయ్యి భార్య కూడా మరణించిందని దర్యాప్తులో తేలినట్లు వెల్లడించారు. మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నేడు చలో కలెక్టరేట్..

*కూసుమంచి, డిసెంబర్ 22 (ప్రభాతవార్త) :*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని చెబుతున్న రైతు రుణమాఫీ అమలులో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో సోమవారం (నేడు) చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపట్టినట్లు కూసుమంచి మండల కమిటీ అధ్యక్షుడు తోటకూరి రాజశేఖర్, కార్యదర్శి గంగాధర్‌లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలలో రైతురుణమాఫీ ప్రధానమైనదని, దానిని సమర్థవంతంగా అమలు చేయకపోగా ప్రభుత్వం రైతులను పండుగ చేసుకోమనడం హాస్యాస్పదం అని అన్నారు. ఇదే విషయంపై రుణమాఫీ కాని రైతులందరితో రైతుసంఘం తరఫున ముఖ్యమంత్రికి పోస్టు కార్డు ద్వారా విజ్ఞప్తి చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఇంకా తెలంగాణలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు డిమాండ్‌తో నేడు ఉదయం 11గంటలకు చలో కలెక్టరేట్ చేపట్టినట్లు నాయకులు, రైతులు, సంఘం సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రాస్తారోకో, దిష్టిబొమ్మ దగ్ధం



*నేలకొండపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానకరంగా వ్యాఖ్యానాలు చేసిన కేంద్ర బిజేపి ప్రభుత్వ హోమ్‌శాఖా మంత్రి అమిత్‌షాను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు ఆదివారం మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పైన కేంద్ర హోమ్‌శాఖా మంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను వారు దగ్ధం చేసారు. కేంద్ర బిజేపి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వారు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, మందడపు మురళీకృష్ణ, బలుసు ప్రమీల, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వరరావు, అమిరబోయిన భిక్షం, నర్సింహరావు, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, బొడ్డు మధు, పెద్దిరాజు నరసయ్య, సామాల మల్లిఖార్జున్‌రావు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో బీసీ వెల్ఫేర్ శాఖ కమీషనర్ బీ.బాలమయదేవి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



శ్రీసీతారామచంద్రస్వామి వారిని బీసీ వెల్ఫేర్ శాఖ కమీషనర్ బీ.బాలమయదేవి ఆదివారం దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈమెకు దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎల్.రమా దేవి మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు.

# సంక్రాంతి నుంచి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు**

**రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ ద్వారా పనులు**

**మున్నేరు నదికి రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మాణానికి నిపుణుల కమిటీ ఏర్పాటు**

*ఖమ్మం డిసెంబర్ 22, ప్రభాత వార్త :*

ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఆదివారం మంత్రి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 57 వ డివిజన్ రమణ గుట్టలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు, రోడ్డుకు భూమి ఇచ్చిన మదన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు నిర్మాణం బాగా ఉంటే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. భగవంతుడు ఇచ్చిన శక్తి మేరకు పేదలకు సహాయం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, సంక్రాంతి నుంచి



ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందని, హౌసింగ్ శాఖ మన జిల్లా మంత్రి దగ్గర ఉంది కాబట్టి ఖమ్మంలో అధికంగా కేటాయింపు ఇవ్వాలని, నగరంలో జనాభా పెరిగిందని పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడ అధికంగా మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాబోయే 4 సంవత్సరాలలో పేదలకు గతంలో లాగా కాలనీలలో ఇండ్లు నిర్మించి అందించడం జరుగుతుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందకపోతే స్థానిక ప్రజాప్రతినిధులు, కమీషనర్ ని కలవాలని, అర్హులందరికీ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నగరానికి నీటి సరఫరా కోసం 220 కోట్లతో అమృత్ క్రింద పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా ముంపు రాకుండా ఉండేందుకు పనులు చేపట్టేందుకు 250 కోట్లు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభించి రాబోయే వర్షాకాలంలో అటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. మున్నేరుకు రెండు వైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మొన్న వచ్చిన వరదలను దృష్టిలో పెట్టుకుని నూతనంగా నిపుణుల కమిటీచే అంచనాలు తయారు చేస్తున్నామని అన్నారు. డంపింగ్ యార్డ్ రోడ్డు విస్తరణ కోసం కోటి 15 లక్షలు మంజూరు చేశామని అన్నారు. నగరంలో స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్లు మంజూరు చేసామని, 500 ఎకరాలలో ఉన్న వెలుగు మట్ల అర్బన్ పార్కును నెహ్రూ జూలాజికల్ పార్క్ లాగా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద పదిహేను, ఇరవై కోట్లు ఖర్చు పెట్టి రోప్ వే ఏర్పాటు చేయడానికి, అక్కడ కొంత సమయం ఆహ్లాదంగా గడిపే పరిస్థితులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. డివిజన్ ల వారీగా అవసరమైన చోట నూతన రోడ్లు, డ్రెయిన్లు మంజూరు చేస్తున్నామని, వీటిని నాణ్యతతో నిర్మించి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. రహదారుల వెంబడి, ప్రభుత్వ భూములలో



ఆక్రమణలు జరుగుతుంటే మొదటి స్థాయిలోనే అధికారులు అరికట్టాలని, లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. నగరంలో పారిశుధ్య చర్యలు మరింత మెరుగ్గా అమలు కావాల్సిన అవసరం ఉందని, కార్పొరేటర్లు బాధ్యత తీసుకొని తమ డివిజన్ లు అందంగా తీర్చిదిద్దాలని, అవసరమైన చోట మొక్కలు ఏర్పాటు చేసి సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. 57వ డివిజన్ లో నూతనంగా అంగన్వాడి కేంద్రం మంజూరు చేస్తామని, ఇక్కడ అవసరమైన విద్యుత్ స్తంభాలు, అవసరమైన ప్రజలకు విద్యుత్ మీటర్లు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు అవుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్లు కూడా ప్రారంభమయ్యాయని, నిన్న కల్లూరు లో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించామని అన్నారు. చక్కని ఎమ్మెల్యేను ఎన్నుకున్నారని, సమయాన్ని వృధా చేయకుండా నిరంతరం ప్రజల కోసం మంత్రి తుమ్మల పాటు పడతారని అన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, నేడు 750 మీటర్ల రోడ్డు నిర్మాణం, 330 మీటర్ల డ్రైయిన్ నిర్మాణ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసామని, వీటిని వారం రోజులలో ప్రారంభించి మూడు నెలలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని అన్నారు. టౌన్ ప్లానింగ్ కు సంబంధించి ఏవరైనా అక్రమ నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణపై ఫిర్యాదులు నమోదు చేసేందుకు పురపాలక కార్యాలయంలో కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 57 వ డివిజన్ అభివృద్ధి కోసం 85 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసుకుంటామని అన్నారు. ఈ డివిజన్ లో ఉన్న సమస్యలను స్థానిక కార్పొరేటర్ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారని, మున్సిపల్ శాఖ, ఇతర అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 57వ డివిజన్ కార్పొరేటర్ యం.డి. రఫీద బేగం, కార్పొరేటర్ కమర్తపు మురళీ, ప్రజాప్రతినిధులు, పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలి

**- మణుగూరు ఏరియా డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ వార్షికోత్సవంలో జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్22 :*

సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణిక్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, కోలిండియాస్థాయిలో మరిన్ని బహుమతులు సాధించి సింగరేణికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు నిర్వహించిన ఏరియా సింగరేణి కాలరీస్ వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. నిత్యసాధనతోనే నైపుణ్యత పెరుగుతుందని, క్రీడాకారులు తమ నైపుణ్యతను పెంచుకోవాలన్నారు. డ్యూటీలోనూ క్రీడల్లోనూ కావాల్సింది ఏకాగ్రత, పట్టుదల అని అన్నారు. ఈ రెండింటితో లక్ష్యసాధన ఎంతో సులువవుతుందని అన్నారు. మణుగూరు ఏరియాను అధిక ఉత్పత్తిలోనే కాకుండా




క్రీడారంగంలోనూ అగ్రభాగాన నిలపాలన్నారు. అనంతరం ఏరియా లెవెల్ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ గౌరవ కార్యదర్శి పీబీ.అవినాష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, మేకల ఈశ్వర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలకు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన ప్రారంభం కానున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా జనవరి 09,2025, జనవరి 10,2025వ తేదీలలో జరగనున్న తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనం బృహత్తర కార్యక్రమాలకు అతిథిగా హాజరవ్వాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్‌ను ఆదివారం కలెక్టరేట్



కార్యాలయంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి(ఈవో) ఎల్.రమాదేవి ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా దేవస్థాన ముఖ్య అర్చకుడు కోటి విష్ణువర్ధన్ ఆచార్యులు వేదాశీర్వచనం అందజేశారు. ఈవో వెంట దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేగ్నేశ రవీంద్రరాజు ఉన్నారు.

# న్యూవిజన్ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన డైరక్టర్ కార్తీక్**

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 22, ప్రభాత వార్త:*

ప్రఖ్యాత గణితశాస్త్రవేత్త, భారతీయ గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ అబాద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 1 నుండి 10 తరగుతుల విద్యార్థులు మ్యాథ్స్ ఎక్స్పో ను నిర్వహించారు. గణిత శాస్త్రానికి చెందిన పైథాగర్స్ థీరమ్, పాస్కల్ లా, ఫజిల్స్ తదితర నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ సి.హెచ్. కార్తీక్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులకు గణితంపై మక్కువ పెరుగుతుందనీ తెలిపారు. ఈ ప్రదర్శనలో గణిత శాస్త్ర మేధావుల సిద్ధాంతాలు, సూత్రాలు, సంఖ్యామానం తదితరాలకు సంబంధించిన 200 లకు పైగా నమూనాలు విద్యార్థులు ప్రదర్శించినట్లు ప్రిన్సిపాల్ అబాద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ సి.హెచ్.కార్తీక్, ప్రిన్సిపాల్ అబాద్ అలీ, పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఎమ్.వి.రమణ, షంషుద్దీన్, వి. విజయ్.ఎస్.మాధురి, వి. శ్రీనివాసరావు, ఫరీద్, రాఘవులు పాల్గొన్నారు.



## మా రహదారి మార్గాన్ని బాగు చేయరా? లింకు రహదారికి మోక్షం లేదా!



కారేపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త

గ్రామాల మధ్య లింకు రహదారులు అధ్వానంగా మారిన ఇటు అధికారులు అటు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నేడు ఒకటిన్నర కిలోమీటర్ల రహదారి మార్గం గుంటలమయమై వాహనదారులు రైతులు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వైనం ఇది మా రహదారి మార్గాన్ని బాగు చేయరా అని బాధిత గ్రామాల ప్రజలు తమ గోడు పట్టించుకోరా అని ప్రశ్నిస్తున్న తీరు ఇది! దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామపంచాయతీ పరిధిలో గల గాజుల తండా గ్రామం నుండి ఉసిరికాయలపల్లి సీతారాంపురం బీటీ రహదారి మార్గం వరకు ఒకటిన్నర కిలోమీటర్ల మట్టి లింకు రహదారి మార్గం కలదు ప్రతినిత్యం ఈ రహదారి మార్గం ద్వారా రైతులు తమ పొలాలకు వెళ్లడంతోపాటు ఏజెన్సీ గ్రామాలకు వెళ్లేందుకు తక్కువ సమయం తీసుకుంటుంది అయితే ఈ రహదారి మార్గానికి ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రస్తుతం లోతైన గుంటలు పడి ప్రయాణించడానికి వీలు లేకుండా ఉంది ఈ మార్గంలో రహదారి చుట్టూ తుమ్మ చెట్లు కొమ్మలు అల్లుకొని ప్రమాదకరంగా మారింది ఈ మార్గంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం లేదు పలుమార్లు ఈ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యేలు ఎంపీలకు వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా అధికారులు మా రహదారి మార్గాన్ని బీటీ నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన

కామేపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:



దేశానికి హోంమంత్రిగా ఉన్న వ్యక్తి దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహోనీయుడు డా॥ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యాలు చేయడం దేశ ప్రతిష్టను పరువును తీయడమే అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, సీపీఐ జిల్లా కమిటీ సభ్యురాలు ఏపూరి లతాదేవి, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్వీ రాకేష్‌లు తీవ్రంగా అన్నారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆదివారం విమర్శలు చేశారు.వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కామేపల్లిలో అంబేద్కర్ వవిగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.... రాజ్యాంగం 75వ,వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను కించపరచేలా చేసిన వాఖ్యాలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు.ఆయన తన మనువాద దృక్పథాన్ని బయటపెట్టారని విమర్శించారు.మోడీ కూడా అమిత్‌షాను సమర్ధించడం తీవ్ర అన్యాయమని ఆరోపించారు.అమిత్‌షాకు కేంద్ర హోంశాఖ మంత్రిగా ఉండే హక్కులేదని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాజీనామా చేసే వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం కామేపల్లి శాఖ కార్యదర్శి బావుసింగ్, వామపక్షాల నాయకులు బిఖ్యా, బండి శ్రీను, ముత్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన వట్టికొండ



కామేపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని యుటీఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు వట్టికొండ శ్రీనివాసరావు ఆదివారం సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎంతో కాలంగా విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే విద్యాశాఖలో పూర్తిగా విలీనం చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులు అందరికీ మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని అన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగినంత సమయం కూడా పట్టదని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినను నేటి వరకు పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు.కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయుల వలె అన్ని సౌకర్యాలు కల్పించాలని,సీఆర్పీలకు కనీసం ట్రావెలింగ్ అలవెన్స్ కూడా ఇవ్వకుండా వెట్టి చాకిరి విధానం వలె ప్రభుత్వం పని చేయించుకుంటుందని,ధరల పెరుగుదల విపరీతంగా ఉన్న కారణంగా వీరందరి వేతనాలను తక్షణం సవరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల టీఎస్ యుటీఎఫ్ అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, పూర్వాధ్యక్షులు మన్నెపల్లి నర్సింహారావు,మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

కాళేశ్వరం,డిసెంబర్ 22, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం మద్దులపల్లిలో మంథని కి చెందిన పటేల్ ఐకేర్ వ్యవస్థాపకులు బుద్దారీ సతీష్ కుమార్, రంజిత్ పటేల్, వారి సహకారంతో మద్దులపల్లి, పలుగుల, కుంట్లం, గ్రామాలకు చెందిన పలువురికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు వారు మాట్లాడుతూ కంటిలో శుక్లాలు, తెరిజియం, రిజినాతో బాధపడుతున్న వారికి బీపీ, రక్తపరీక్షలు నిర్వహించారు ఉచిత కంటి ఆపరేషన్ చేసుకునేవారు కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు ఆస్పత్రిలో కంటి వైద్యం చేయించుకోవాలని వారు సూచించారు త్వరలోనే వివరాలు తెలియ పరుస్తామని అన్నారు కంటి వైద్యం కొరకు వెళ్లే వారికి తామే స్వయంగా రవాణా భోజన సౌకర్యం కల్పిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి రాజేందర్, బాపురెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నిట్టూరి రాకేష్, అంగన్వాడి టీచర్ తిరుపతమ్మ, పూతల శ్యామ్, మచ్చ రాజేష్, గట్టయ్య, స్థానికులు పాల్గొన్నారు

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



కారేపల్లి: డిసెంబర్ 22 ప్రభాతవార్త

సింగరేణి మండలం గాజుల తండాకు చెందిన మైనార్టీ నాయకులు షేక్ గౌస్ పాషా ఐషా దంపతుల కొడుకు కూతురి అఖిహ దావత్ ఇస్లాం నగర్ లో ఆదివారం ఘనంగా వహించారు . అందరిని మండల కాంగ్రెస్ నాయకులు ఈ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మేదరి టోనీ, ఎండి హనీఫ్, ఎండి యాకూబ్ అలీ, ధారావత్ వినోద్ నాయక్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం



కామేపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

సీపీఎం కామేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను మండల పరిధిలోని పింజరమడుగుగ్రామంలో ఆదివారం దగ్ధం చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ పట్ల అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు.తక్షణమే అమిత్‌షా క్షమాపణ చెప్పాలని,హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు దిగ్గి కృష్ణ, సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, కిన్నెర రామచంద్రయ్య, దేగల రాంబాబు,అడపా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోడి కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



కామేపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పెద్దలచ్చతండాకు చెందిన అజ్మీర మోతిలాల్ భార్య అజ్మీరా బోడి ఇటీవల మృతి చెందారు.ఆదివారం నిర్వహించిన బోడి దశదినకర్మలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు,వడియాల కృష్ణరెడ్డి,మూడ్ కృష్ణప్రసాద్ నాయక్‌లు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అజ్మీర విజయలక్ష్మి రాజునాయక్,నాయకులు మేదర శ్రీనివాస్, జెల్లి రాములు,ఆదూరి ప్రసాద్, చిపల్లపల్లి పుల్లయ్య, దేవుండ్ల కృష్ణయ్య, అజ్మీర సక్రు,గండమాల చందు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వామివారి హుండీ లెక్కింపు

కాళేశ్వరం డిసెంబర్ 22 ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హుండీలను నేడు 10 గంటలకు లెక్కించడం జరుగుతుందని ఆలయ ఈవో ఎ, మారుతి ఒక ప్రకటనలో తెలిపారు కావున అధికారులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సకాలంలో పాల్గొని లెక్కింపు కార్యక్రమానికి సహకరించాలని ఈఒ కోరారు.